జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 188 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -03 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ..
## ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం



ప్రకటించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్

కసబ్ మృతిని ధ్రువీకరించిన హమాస్

అతడు తమ పొలిటికల్ చీఫ్ కాదని, లోకల్ గ్రూప్ అధికారి మాత్రమేనని స్పష్టీకరణ

## అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి..
## ఇప్పటికే ఓటేసిన 6 కోట్ల మంది




ఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి మొదలైంది. నవంబర్ 5 ఎన్నికల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు కొన సాగు తున్నాయి. ప్రధాన పోలింగ్‌కు ముందు ముందస్తు ఓటింగ్ ప్రక్రియ ఊపందుకుంది. ఇప్పటి వరకూ దాదాపు ఆరు కోట్ల మంది అమెరికన్లు ముందస్తు ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఓటేసినట్లు తెలిసింది. ఇందులో కొందరు


## 18 మంది 'బంగ్లా'
## హిందువులపై దేశద్రోహం కేసు ?



: బంగ్లాదేశ్ లో హిందూ సంఘాల నాయకులపై వేధింపులు పెరిగిపోయాయి. దాదాపు 18 మంది హిందూ నేతలపై దేశద్రోహం కేసులు నమోదు చేశారంటూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఛటోగ్రామ్ నగరంలోని పుండరీక్ ధామ్ ఆలయ కమిటీ అధ్యక్షుడు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిపైనా ఈ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. అక్టోబరు 25న ఛటోగ్రామ్ నగరంలోని లాల్ దిఘి ఏరియాలో మిగతా 2లో..

# వాళ్లను వదిలి పెట్టను: వైసీపీ నేతలకు
# బాబు వార్నింగ్ ఎన్నికలకు ముందు..

- తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్ట ప్రకారం శిక్షించి తీరుతా
- బెల్టు షాపులు పెట్టే వారు ఒళ్లు దగ్గర పెట్టుకోవా లని సూచించారు
- ఉచిత ఇసుక విషయంలోనూ చంద్రబాబు కొన్ని హెచ్చరికలు చేశారు.
- టీడీపీలో ఉన్న కొందరు దూకుడు నాయకులను ఉద్దేశించి కూడా చంద్రబాబు వార్నింగ్



వైసీపీ నేతలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. "వాళ్లను వదిలి పెట్టను" అని గట్టిగా తేల్చి చెప్పారు. హద్దులు దాటి వ్యవహరించిన ఏఒక్కరినీ వదిలేది లేదన్నారు. ఎన్నికలకు ముందు అనేక రూపాల్లో టీడీపీ నాయకులను ఇబ్బంది పెట్టా రని.. వారిని వదిలి పెట్టబోనని చెప్పారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని హెచ్చరించారు. శ్రీకాకు ళంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన - సూపర్ సిక్స్ - అమలు కార్యక్రమ మిగతా..2లో

## రాజులు కూడా ఇలా కట్టుకోరేమో
## : రుషికొండ భవనాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



: విశాఖ రుషికొండ ప్యాలెస్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రుషికొండ భవనాలు కళ్లు చెదిరేలా ఉన్నాయని తెలిపారు. ఒక వ్యక్తి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసింది ఇక్కడేనని విమర్శించారు. గుండె చెదిరే వాస్తవాలు బయట పడుతున్నాయన్నారు. రుషికొండ ప్యాలెస్‌కి రూ. రూ. 450 కోట్లు ఖర్చు చేశారని, తొలుత టూరిజం కోసం అన్నారని, ఆ తర్వాత మిగతా 2లో..

## వాళ్లకు మీకు తేడా ఏంటి?..
## ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు

: దీపం పెట్టామని గప్పాలు కొడుతూ విద్యుత్ చార్జీల తో వాతలు పెడుతున్నారని, చార్జీల పెంపు కు నిరసనగా కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందో ళనల కు పిలుపునిస్తున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ శర్మిల అన్నారు. విద్యుత్ చార్జీల సర్దు బాటుపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆమె.. కూటమి ప్రభుత్వం పై హాట్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా శర్మిల.. 3 సిలిండర్లు ఉచితం గా ఇస్తూ మిగతా 2లో..



## బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కావాలంటే ఆ లెక్కలు చూడండి: కేటీఆర్



- బీఆర్ఎస్ పథకాలను స్కాములు అంటూ ప్రచారం చేశారని మండిపాటు
- కేంద్రం లెక్కలు చూసి నిజాలు తెలుసుకోవాలని సూచన
- కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి మారాలని హితవు

# డియర్ ప్రధాని మోదీ గారూ...
# మేమేం చేశామో చూడండి

అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దన్న ఖర్గే

కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శలు

తమ ప్రభుత్వంపై మీరు చేసిన విమర్శలు సరికాదన్న సీఎం



హైదరాబాద్ : డియర్ నరేంద్రమోదీ గారూ... అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. మా ప్రభుత్వంపై మీరు చెప్పిన అవాస్తవాలను సరిదిద్దుతున్నానని పేర్కొన్నారు. అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ మిగతా..2లో

## ఐదేళ్లలో మన రోడ్లను చూసి పక్క రాష్ట్రాలు హేళన చేశాయి.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



వైసీపీ పాలనలో రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి

రాష్ట్రంలో రోడ్లను చూసి పక్క రాష్ట్రాల వాళ్లు హేళన చేసే వరకు పరిస్థితి వచ్చింది

ఆంధ్రా ఎస్కోబార్ వచ్చి రోడ్లపై గుంతలు పెట్టి వెళ్లాడని ఎద్దేవా

## నేను ఒక్క ఎన్నికల్లో ఎవరికైనా సలహా ఇస్తే....



- ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడికి సలహాలిచ్చేందుకు ఫీజ్ రూ. 100 కోట్లు
- బిహార్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా తన ఫీజును వెల్లడించిన ప్రశాంత్ కిశోర్
- ఇటీవలే జన్ సూరజ్ పేరిట కొత్త పార్టీ పెట్టిన ఎన్నికల వ్యూహకర్త
- నాలుగు చోట్ల తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టిన రాజకీయ విశ్లేషకుడు
- బిహార్ ఉప ఎన్నికలు నవంబర్ 13న.. 23న ఫలితాలు



## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా ప్రజా పాలన: హరీశ్‌రావు

- అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం
- పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి
- తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు

హైదరాబాద్: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని మిగతా 2లో..

# పోరాడి సాధించుకున్న తెలంగాణలో
# మళ్లీ ఎమర్జెన్సీ రోజులు: కేటీఆర్

ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారన్న మాజీ మంత్రి

పోరాటం తెలంగాణకు కొత్తకాదని.. ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉందన్న కేటీఆర్

ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని వ్యాఖ్య



హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మరోసారి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. మిగతా..2లో

## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ..
## ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం

ఢిల్లీ : హమాస్‌ను ఇజ్రాయెల్ దెబ్బ మీద దెబ్బ కొడుతోంది. ఇప్పటికే ఆ సంస్థ చీఫ్ యహ్యా సిన్వర్‌ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ తాజాగా ఆ సంస్థ పొలిటికల్ బ్యూరో చీఫ్‌ను కూడా హతమార్చింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హమాస్ సీనియర్ అధికారి అయిన ఇజ్ అల్-దిన్ కసబ్‌ను వైమానిక దాడుల్లో హతమార్చినట్టు తెలిపింది. హమాస్ పొలిటికల్ బ్యూరోలో అతడు కీలకంగా ఉన్నట్టు పేర్కొంది. ఐడీఎఫ్ ఇంటెలిజెన్స్, ఇజ్రాయెల్ సెక్యూరిటీ ఏజెన్సీ సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు వివరించింది. ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడులు అమలు పరిచేందుకు అతడికి అధికారం ఉందని తెలిపింది. కసబ్ సహాయకుడు అయ్‌మన్ అయేష్ కూడా దాడుల్లో హతమైనట్టు ఐడీఎఫ్ పేర్కొంది. హమాస్ కూడా కసబ్ మృతిని ధ్రువీకరించింది. ఆయనతోపాటు మరో అధికారి కూడా మరణించినట్టు తెలిపింది. వారు ప్రయాణిస్తున్న కారుపై ఇజ్రాయెల్ దాడి చేసిందని పేర్కొంది. అయితే, ఇజ్రాయెల్ చెబుతున్నట్టు అతడు హమాస్‌లో అత్యధిక ర్యాంకులో లేడని, కసబ్ స్థానిక గ్రూపు అధికారి మాత్రమేనని వివరించింది. మరోవైపు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడిలో 45 మంది మృతి చెందారు.

## అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి..
## ఇప్పటికే ఓటేసిన 6 కోట్ల మంది

మొదటి పేజి తరువాయి

పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయగా.. మరికొందరు మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఇటీవలే తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో గత ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. దాదాపు 40 నిమిషాల పాటు క్యూలో నిల్చొని ఓటు వేసినట్లు యూఎస్ మీడియా తెలిపింది.

కమలా హారిస్ %ఎం% ట్రంప్.. గెలుపెవరిదో..?

కాగా, యూఎస్ అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనున్నాయి. డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ , రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగారు. ఇరువురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఇప్పటి వరకూ వెలవడిన ఎన్నికల సర్వేల్లో కమలా హారిస్ గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. అయితే, ముఖ్య రాష్ట్రాలైన జార్జియా, నార్త్ కరోలినాలో హారిస్, ట్రంప్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది. తాజా సర్వే ప్రకారం, జార్జియాలో ట్రంప్‌కు 48 శాతం, హారిస్‌కు 47 శాతం మద్దతు ఉంది. ఇక, నార్త్ కరోలినాలో హారిస్‌కు 48 శాతం, ట్రంప్‌కు 47 శాతం మద్దతు లభించింది. 2008లో డెమోక్రటిక్ అభ్యర్థి ఒబామాకు మద్దతు తెలిపిన నార్త్ కరోలినా, ఆ తరువాత రిపబ్లికన్ అభ్యర్థుల వైపు మొగ్గుచూపుతోంది. జార్జియాలోనూ గత ఎన్నికలలో గట్టి పోటీ ఉండగా, చివరకు 2020లో బైడెన్ కేవలం 1 శాతం మెజారిటీతో గెలిచిన విషయం గమనార్హం.

ఇప్పుడు గెలిచినా.. వచ్చే ఏడాదే ప్రమాణ స్వీకారం..!

ఇక నవంబర్ 5న ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వచ్చే ఏడాది జనవరిలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విజయం సాధించిన 11 వారాల తర్వాతే వారు ప్రమాణ స్వీకారం చేస్తారు. అయితే, తొలుత నవంబర్‌లో ఎన్నికైన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మార్చి 4వ తేదీన జరిగేది. ఇందు కోసం దాదాపు నాలుగు నెలల సమయం పట్టేది. అమెరికాలో 'గ్రేట్ డిప్రెషన్' సందర్భంగా ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నిక నుంచి ప్రమాణ స్వీకారానికి మధ్యలో ఉన్న గ్యాప్‌ను మూడు నెలలకు కుదించారు. ఇందుకోసం 1933లో సవరణను తీసుకొచ్చారు. దాని ప్రకారం నవంబర్‌లో ఎన్నికైన అధ్యక్షుడు జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారు.

## 18 మంది 'బంగ్లా'
## హిందువులపై దేశద్రోహం కేసు ?

మొదటి పేజి తరువాయి

హిందూ సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. హిందువుల పై వేధింపులు, దాడులకు సంబంధించిన కేసుల విచారణకు ప్రత్యేక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మైనారిటీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. అయితే అక్టోబరు 25వ తేదీనే లాల్ దిఘి ఏరియాకు 2 కి.మీ దూరంలోని మరో ఏరియాలో కొందరు యువకులు హల్‌చల్ చేశారు.బంగ్లాదేశ్ జాతీయ పతాకం ఉన్న పోల్‌కు.. దాని కంటే ఎక్కువ ఎత్తులో కాషాయ పతాకాన్ని కట్టారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీని ఆధారంగా ఆ రోజు నిరసన తెలిపిన హిందూ సంఘాల నాయకుల్లో 38 మందిపై దేశ ద్రోహం కేసును నమోదు చేయాలంటూ స్థానిక పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదు ఆధారంగా 18 మందిపై దేశ ద్రోహం కేసును నమోదు చేశారనే ప్రచారం జరుగుతోంది. మిగతా 20 మందిలో పలువురిపై ఈ కేసును నమోదు చేస్తారని అంటున్నారు. వాస్తవానికి నేరుగా దేశ ద్రోహం కేసును నమోదు చేసే అధికారం బంగ్లాదేశ్ పోలీసులకు లేదు. అందుకోసం దేశ హోంశాఖ ఉన్నతాధికారుల అనుమతిని పొందాల్సి ఉంటుంది. ఇక కాషాయ పతాకాన్ని యువకులు కట్టిన వ్యవహారంతో తమ సంబంధం లేదని చిన్మయ్ కృష్ణదాస్ స్పష్టం చేశారు. తమ నిరసన స్థలం.. జెండాలు కట్టిన ప్రదేశం చాలా దూరంలో ఉన్నాయని తేల్చి చెప్పారు.


## రాజులు కూడా ఇలా కట్టుకోరేమో
## : రుషికొండ భవనాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రపతి, ప్రధాని కోసమని చెప్పారని గుర్తు చేశారు. ప్రధాని రాష్ట్రపతి ఎప్పుడూ ఇలాంటి ప్యాలెస్‌లు కోరుకోలేదని తెలిపారు. రూ. 36 లక్షలు పెట్టి బాత్ టబ్ చేయించారన్నారు. "7 బ్లాకులలతో విలావంతమైన భవనాలు కట్టారు. రుషికొండలో 18 ఎకరాల్లో భవనాలు నిర్మించారు. విలాసం కోసం ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఎటు నుంచి చూసినా సముద్రం కనిపించేలా కట్టారు. రాజులు కూడా ఇలాంటివి కట్టుకోలేదేమో. వైట్ హౌస్, రాష్ట్రపతి భవన్‌లోనూ ఇంత విలాసం లేదు. ఒకప్పుడు రాజులు విలాసవంతమైన భవనాలు కట్టుకునేవాళ్లు. కోర్టులు, కేంద్రాన్ని మభ్య పెట్టి నిర్మాణాలు చేపట్టారు. విచారణ చేపడితే అన్ని బయటకు వస్తాయి. పేదల పేర్లు చెప్పి విలాసవంతమైన భవనాలు కట్టారు. ఈ భవనాలకు పెట్టిన ఖర్చు రూ. 500 కోట్లను రోడ్లకు పెట్టి ఉంటే గుంతలు ఉండేవి కాదు. రుషికొండ భవనాలను వీడియో తీసి ప్రజలకు అందిస్తాం. భవనాల్లోకి వారిని అనుమతిస్తాం. ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటాం" అని చంద్రబాబు పేర్కొన్నారు

## వాళ్లకు మీకు తేడా ఏంటి?..
## ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ శర్మిల విమర్శలు


మొదటి పేజి తరువాయి



పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గప్పాలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్... విద్యుత్ సర్దుబాటు చార్జీలతో మరో వైపు వాతలు పెడుతోందని ఆరోపణలు చేశారు. "ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే" ఇదేనని ఎద్దేవా చేశారు. ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది రూ.2685 కోట్లు.. ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ.6వేల కోట్లు అని, ఇంకా రూ.3వేల కోట్లు ప్రజలపైనే అధనపు భారం పడుతుందని చెప్పారు. అంతేగాక దీపం-2 కింద వెలుగులు పక్కన పెడితే.. కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం నింపేది కారు చీకట్లేనని విమర్శలు చేశారు. అలాగే గత వైసీపీ చేసిన పాపమే ఇదని, ఈ ప్రభుత్వానికి సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది ఏపీఈఆర్‌సీ తప్పు.. మేము కాదని, చెప్తున్నవి కుంటి సాకులు తప్ప మరోటి కాదన్నారు. గత ప్రభుత్వం 9 సార్లు చార్జీలు పెంచిందని, తాము అధికారంలోకి వచ్చాక.. ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని, అవసరం అయితే 35 శాతం చార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇక వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో 9 సార్లు చార్జీలు పెంచితే, మీరూ మొదలుపెట్టారు కదా.. మీకు వాళ్లకు తేడా ఏంటని ప్రశ్నించారు. అలాగే ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ.35 వేల కోట్లు ప్రజలపై భారం మోపితే, మీరు కూడా భారం మోపడం మొదలు పెట్టారు.. మీకు వాళ్లకు తేడా ఏంటని నిలదీశారు. ఆరు వేల కోట్లు ప్రజలపై మోపడం భావ్యం కాదని, బీజేపీ కి మద్దతు ఇస్తున్నారు కదా.. సాయం తీసుకొచ్చి, ప్రభుత్వమే ఈ భారం మోయాలని చెప్పారు. ప్రజలపై సర్దుబాటు చార్జీల భారాన్ని మోపినందుకు నిరసనగా ఈ నెల 5 న ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు శర్మిల పిలుపునిచ్చారు.

## వాళ్లను వదిలి పెట్టను: వైసీపీ నేతలకు బాబు వార్నింగ్ ఎన్నికలకు ముందు..

మొదటి పేజి తరువాయి



బహిరంగం సభలో చంద్రబాబు మాట్లాడారు. ఎన్నికలకు ముందు.. అనేక మంది టీడీపీ బాధితులు ఉన్నారని, వారందరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. తమ్ముళ్లకు కూడా.. ఇదేసమయంలో టీడీపీలో ఉన్న కొందరు దూకుడు నాయకులను ఉద్దేశించి కూడా చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. అయితే ఎవరి పేరును ప్రస్తావించకుండానే ఆయన హెచ్చరికలు చేయడం గమనార్హం. బెల్టు షాపులు పెట్టే వారు ఒళ్లు దగ్గర పెట్టుకోవా లని సూచించారు. బెల్టు షాపులు పెట్టి.. ప్రజలనుదోచుకునేవారి విషయంలో తాను కూడా బెల్టు తీస్తానని ఆయన వార్నింగ్ ఇచ్చారు. అదేవిధంగా ఉచిత ఇసుక విషయంలోనూ చంద్రబాబు కొన్ని హెచ్చరికలు చేశారు. ఇసుక విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే.. పీడీ యాక్టు నమోదు చేయించి అరెస్టు చేయిస్తామని తేల్చి చెప్పారు. ప్రతి విషయంలోనూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విశాఖ కూడా రాజధానే! విశాఖ పట్నం కూడా రాజధానేనని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే.. ఆర్థిక రాజధానిగా దీనిని డెవలప్ చేయనున్నట్టు చెప్పారు. దీనికి సంబంధించి ఇప్పటికే పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. గతంలో తీసుకువచ్చిన పెట్టుబడులు.. వైసీపీ హయాంలో నేతల బెదిరింపులతో వెళ్లిపోయాయని అన్నారు. ఇప్పుడు మళ్లీ వారిని పిలుస్తున్నట్టు చెప్పారు. రాజధాని అమరావతికి కేంద్రం సహకరిస్తోందని, నిర్మాణాలను త్వరలోనే ప్రారంభిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. విశాఖకు అభయం విశాఖపట్నం స్టీలు ప్లాంటును ప్రైవేటీకరణ కాకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. దీనిపై పట్టుదలతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కేంద్రంతో చర్చలు జరుపుతున్నామన్నారు. విభజన హామీలలో కీలకమైన.. విశాఖ రైల్వే జోన్‌కు రెండు మూడు రోజుల్లో భూమి పూజ చేయనున్నట్టు చెప్పారు. ఇక, శ్రీకాకుళంపై ఈ సందర్భంగా చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. త్వరలోనే విమానాశ్రయాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసి.. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామన్నారు.

## డియర్ ప్రధాని మోదీ గారూ... మేమేం చేశామో చూడండి

మొదటి పేజి తరువాయి



చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అభివృద్ధి కుంటుపడి ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలపై సీఎం స్పందించారు. తెలం గాణ రాష్ట్రంపై, మా ప్రభుత్వంపై మీరు చేసిన ప్రకటన సరికాదని, మీ విమర్శల్లో వాస్తవిక లోపాలు ఉన్నాయని, అందుకే నేను వాస్తవాలు మీ ముందు ఉంచుతున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనతో అందరూ ఇబ్బంది పడ్డారని, గత ఏడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో అందరిలోనూ సంతోషం వెల్లివిరిసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేశామని వెల్లడించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల కవరేజీని అమలు చేశామన్నారు. గత పది నెలల కాలంలో తెలంగాణలో 101 కోట్లకు పైగా మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగిం చుకున్నారని, తద్వారా వారు రూ.3,433.36 కోట్లు ఆదా చేసుకున్నట్లు పేర్కొన్నారు.రైతులకు భరోసా ఇచ్చే క్రమంలో రైతు రుణమాఫీని అమలు చేశామన్నారు. దీంతో రాష్ట్రంలోని 22,22,365 మంది రైతులు అప్పులు లేకుండా రాజులా జీవిస్తున్నారని తెలిపారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, ఇప్పటికే రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం కేవలం రూ.500కే గ్యాస్ సిలిండర్ వస్తుందని పేర్కొన్నారు. ఈ గ్యాస్ సిలిండర్ల ద్వారా 42,90,246 మంది లబ్ధి పొందినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని... ఇలా వచ్చిన కొన్నిరోజుల్లోనే ఏ బీజేపీ ప్రభుత్వం సాధించని రికార్డ్ సాధించాం అని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు చేసే కేటాయింపులు 40 శాతానికి పైగా పెంచామన్నారు. నిర్లక్ష్యానికి గురైన మూసీ పునరుజ్జీవానికి తాము అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. నదులు, చెరువులను తాము రక్షిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఒక్క అంగుళం చెరువు కూడా ఆక్రమణకు గురి కాలేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధత కలిగి ఉన్నామని పేర్కొన్నారు. 11 నెలల కాలంలో బీఆర్ఎస్ చీకటి కోణాన్ని అంతం చేశామన్నారు. ఇప్పుడు తెలంగాణ ఉదయించిన సూర్యుడిలా ప్రకాశిస్తోందని పేర్కొన్నారు.కాగా, ఆర్థికంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దని, బడ్జెట్‌కు అనుగుణంగా మనం హామీలు ఇవ్వాలని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తమ పార్టీ రాష్ట్ర యూనిట్లకు సూచించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## బీఆర్ఎస్ హయాంలో జరిగిన
## అభివృద్ధి కావాలంటే ఆ లెక్కలు చూడండి: కేటీఆర్

హైదరాబాద్ : గత పదేళ్ల కాలంలో తెలంగాణలో ఎంతో అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసి బుద్ధి తెచ్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను స్కాములు అంటూ దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. కేంద్రం లెక్కలు చూశాక అయినా అసలు నిజం తెలుసుకోవాలని పేర్కొన్నారు. కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని... అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలన్నారు. పంటల దిగుబడితో పాటు పశుసంపదలోనూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనా కాలంలో పండుగ కనిపించిందన్నారు. కులవృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. మన రాష్ట్రంలోని డిమాండ్‌కు అనుగుణంగా మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. కేసీఆర్ ప్రతి ఆలోచన వెనుక సుదీర్ఘ అధ్యయనం ఉందన్నారు. కేసీఆర్ లక్ష్యం మేరకు ఆరోగ్య తెలంగాణ నిర్మాణం చేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గొర్రెలు, చేప పిల్లల పంపిణీని నిలిపివేసిందని విమర్శించారు. తద్వారా కుల వృత్తులను రూపుమాపే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.

## నేను ఒక్క ఎన్నికల్లో ఎవరికైనా సలహా ఇస్తే....

ఢిల్లీ : ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఎన్నికల వ్యూహకర్తగా ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడికి సలహా లిచ్చేం దుకు ఎంత ఫీజు తీసుకుంటారనే ఉత్సుకత అంద రికీ ఉండే ఉంటుంది. ఆయన సలహాలతో ఎన్నో పార్టీలు ఎన్ని కల్లో విజయం సాధించడం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డం జరిగాయి. అందుకే ఆయన ఎన్నికల వ్యూహానికి తిరుగుండదు అనేది చాలా మంది అభిప్రాయం. అయితే, తాజాగా తాను ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడికి సలహాలిచ్చేందుకు ఎంత తీసుకుంటారనే వివరాలను ఆయన స్వయంగా వెల్లడించారు. రూ. 100 కోట్లకు పైగా తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. బీహార్‌లో జరగనున్న ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిశోర్ తన ఫీజు వివరాలను వెల్లడించారు. బెలగంజ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికల ప్రచారాలకు ఎలా నిధులు సమకూరుస్తారో చెప్పాలని ప్రజలు తనను తరచుగా అడుగుతారని ఆయన పేర్కొన్నారు. వాటికి సమాధానంగా ఇప్పుడిలా తన ఫీజు వివరాలను ప్రశాంత్ కిశోర్ వెల్లడించారు. "వివిధ రాష్ట్రాలలో పది ప్రభుత్వాలు నా వ్యూహాలపై నడుస్తున్నాయి. నా ప్రచారానికి టెంట్లు, పందిరి వేయడానికి నా దగ్గర డబ్బు సరిపోదని మీరు అనుకుంటున్నారా? నేను ఒక్క ఎన్నికల్లో ఎవరికైనా సలహా ఇస్తే.. నా ఫీజు రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువే. నేను అలాంటి ఒక ఎన్నికల సలహాతో నా ప్రచారానికి నిధులు సమకూర్చుకోగలను" అని ఆయన చెప్పుకొచ్చారు. బీహార్‌లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికలకు జన్ సూరజ్ అభ్యర్థులను నిలబెట్టారు. బెలగంజ్ నుంచి మహ్మద్ అమ్జాద్ జన్ సూరజ్ పార్టీ అభ్యర్థిగా ఉంటే.. ఇమామ్‌గంజ్ నుంచి జితేంద్ర పాశ్వాన్, రామ్‌గఢ్ నుంచి సుశీల్ కుమార్ సింగ్ కుష్వాహా, తరారీ నుంచి కిరణ్ సింగ్ బరిలో ఉన్నారు. నవంబర్ 13న ఉప ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడవుతాయి.

## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల
## గొంతు నొక్కడమేనా ప్రజా పాలన: హరీశ్‌రావు

మొదటి పేజి తరువాయి

రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజా పాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

కేసులకు భయపడం.. : - కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

### పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తుందని ఫైర్ అయ్యారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తోందని దుయ్యబట్టారు.

## ఐదేళ్లలో మన రోడ్లను చూసి
## పక్క రాష్ట్రాలు హేళన చేశాయి.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




అమరావతి : ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రోడ్లను చూసి పక్క రాష్ట్రాలు హేళన చేశాయని సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెంలో రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుంతలు లేని రోడ్లే తమ ప్రభుత్వ అభిమతమని అన్నారు. వైసీపీ పాలనలో రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని ఆరోపించారు. మరికొన్ని చోట్ల ప్రమాదకరమైన గోతులు చేశారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో రోడ్లను చూసి పక్క రాష్ట్రాల వాళ్లు హేళన చేసే వరకు పరిస్థితి వచ్చిందని అన్నారు. రహదారుల కోసం గత ఐదేళ్లలో రూ.వెయ్యి కోట్లు కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఏ ప్రాంతంలోనైనా రోడ్లు ఉంటనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రహదారులు బాగుంటేనే పరిశ్రమలు వచ్చి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఆంధ్రా ఎస్కోబార్ వచ్చి రోడ్లపై గుంతలు పెట్టి వెళ్లాడని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లపై నాట్లు వేయడం.. చేపలు పట్టిన పరిస్థితులు చేశామని అన్నారు. రాష్ట్రంలో కావాల్సింది సమగ్ర అభివృద్ధి అని.. సంక్రాంతి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై ఒక్క గుంత కూడా ఉండకుండా చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛగా నవ్వుకున్న పరిస్థితులు కూడా లేవని.. నేడు ప్రజలంతా సుఖ సంతోషాలతో బతుకుతున్నారని తెలిపారు. దేశం శరవేగంగా దూసుకెళ్తున్న సమయంలో రాష్ట్రంలో రోడ్లు ఇలా ఉండటానికి కారణం జగనే అని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు రూ.లక్ష కోట్ల మేర బకాయిలుకి ప్రభుత్వ పెట్టి వెళ్లారని.. రూ.10 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని తెలిపారు. చివరి కార్యాలయాల ను తాకట్టు పెట్టి అప్పులు చేశారని మండిపడ్డారు. విశాఖ లో 52 ఎకరాల్లో రైల్వే జోన్ కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. రూ.2,500 కోట్లతో అమరావతి రైల్వే లైన్ ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. విశాఖ నుంచి అమరావతి కి 2 గంటల్లో చేరుకునేలా బుల్లెట్ ట్రైన్ కు నాంది పలకబోతున్నామని తెలిపారు. రాష్టంలో మౌలిక సదుపాయాలు పెంచి అభివృద్ధిని పరిగెత్తిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఆపదలో ఉన్న మహిళకు లక్ష రూపాయల ఎల్వోసి మంజూరు పత్రాలను అందజేసిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ /నవంబర్ 02(జనం రిపోర్టర్): ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనే మహిళ అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో, ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారిని సంప్రదించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ స్పందించి, గౌరవ ఇంఛార్జ్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్.ఓ.సి ని మంజూరు చేయించారు. మంజూరైన లక్ష రూపాయల ఎల్వోసీ పత్రాలను సదరు భాదిత కుటుంబానికి ఈరోజు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సచివాలయ ఆవరణలో అందజేశారు. ఆపద సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారికి భాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.


## 1980లో కుమ్మరి మల్లయ్య చనిపోతే
# 1995 కుమ్మరి పుష్ప వేల జన్మించిదో
### సర్టిఫికెట్ జరిచేసిన అధికారులు




/నవంబర్ 02(జనం రిపోర్టర్): ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్రఅధికార ప్రతి నిది డా జాడి రామరాజునేత మాట్లాడుతూ ఏటూరునాగారం గ్రామపంచాయతీ పరిధిలో మానసపల్లి కుమ్మరి సమ్మక్క 2022లో చనిపోవడం వలన సమ్మక్క కుటుంబ సభ్యులకు చెందకుండా జగజాంపుల



పోషలు బిడ్డా జగజాంపుల పుష్పతో కాంగ్రెస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజునేత అన్నారు అదేవిదంగా 1980లో చనిపోయిన కుమ్మరి మల్లయ్య కు బిడ్డా ఎట్లా జన్మించిదో సర్టిఫికెట్ జరిచేసిన ప్రభుత్వ అధికారులు సర్టిఫికెట్ జరిచేయించిన కాంగ్రెస్ నాయకులు చెప్పాలని అన్నారు తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశుసంక్షమా శాఖ మంత్రి నియోజకవర్గం లో




కాంగ్రెస్ పార్టీ నాయకులుఅవినీతి అక్రమాలు చెయ్యడం కోసం సర్వశక్తుల ప్రయత్నం చేస్తున్నారని అన్నారు అదేవిదంగా కుమ్మరి సమ్మక్క భూమి ఆక్రమించుకోవడం జగజాంపుల పోషలు మరణ ధ్రువీకరణ సర్టిపికెట్ లో కుమ్మరి సమ్మక్క తండ్రి భర్త ఉన్న దగ్గర జగజాంపుల పోషలు పేరుతో తీసుకోవడం వలన కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం విఫలం కావడం తో మరో కొత్త ప్రయోగం చేసి జగజాంపుల పుష్ప తండ్రి పోషలు బిడ్డా ను ఇంటి పేరు తండ్రి పేరు మర్చి భూమి ఆక్రమించుకోవడం కోసం ఫ్యామిలీ సర్టిఫికెట్ తీసుకొని భూమి ఆక్రమించుకోవడం కోసం కుమ్మరి పుష్ప తండ్రి మల్లయ్య గా ఆధార్ కార్డు రేషన్ కార్డు లో జగజాంపుల పూజ ఉన్నది తీసుకున్న జగజాంపుల పుష్ప జగజాంపుల పోషలు పైనా ఆక్రమించుకోవడం ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నాయకులపైన న్యాయవిచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతి నిది డా జాడి రామరాజు నేత అన్నారు

# స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభం...




రామడుగు /నవంబర్ 02(జనం రిపోర్టర్): రామడుగు మండల కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో నలువాల వంశీధర్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా చోప్పదండి నియోజకవర్గం స్థాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ కు నియోజకవర్గము నుండి వివిధ మండలాల నుండి 50 జట్లు పాల్గొనడం జరిగింది.ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ కు అతిథులుగా రామచంద్రపురం ఉప సర్పంచ్ గోపాల్ రావు పేట మాజీ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ చాద ప్రభాకర్ రెడ్డి.పాత్రికేయులు సీనియర్ క్రీడాకారుడు తోట కృష్ణ. వాగ్దేవి డిగ్రీ కళాశాల డైరెక్టర్ పూరెళ్ళ శేఖర్ పాల్గొనగా రాగం కనకరాజు మాదం చంద్రమోహన్ లు ఈ టోర్నమెంట్ కు దాతలుగా నిలిచారు.అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించి వారు మాట్లాడుతూ....క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ప్రతి మండల కేంద్రంలో క్రీడాకారుల కోసం ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి క్రీడాకారులకు మరణించాక ప్రోత్సాహం అందే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు కాగా ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25000 రెండవ బహుమతిగా 15వేల రూపాయలు దానితో పాటు ప్రోత్సాహ బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్గనైజర్స్ బోదాసు తిరుపతి పూరెల్ల మనోజ్ ఆనందం లక్ష్మణ్ సురేందర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి /నవంబర్ 02(జనం రిపోర్టర్): దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం అనే కార్యక్రమం మొదలుపెట్టిన విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా మిగిలిన భోజనం మాత్రమే కాకుండా మేమే వంద మందికి భోజనం పెడతామంటూ పొదిలి లోని వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు ముందుకు వచ్చారు వీరు ప్రతి శనివారం క్రమం తప్పకుండా మరియు మిగతా రోజుల్లో ఏమైనా కార్యక్రమాలు చేసినా కూడా ఒక 70 మందికి భోజనాన్ని ఫౌండర్ కి అందిస్తూ వస్తున్నారు ప్రతి శనివారం లాగానే ఈరోజు కూడా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులకు 70 మందికి సరిపడా భోజనాన్ని అందివ్వడం జరిగింది ఈ భోజనాన్ని పొదిలి కాలేజ్ రోడ్డులోని శ్రీపతి నగర్ లో ఉంటున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ భోజనం అందుకున్న నిరుపేదలు తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధ, రాంబాబు, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సార్వత్రిక శక్తి,ఆధ్యాత్మిక జ్ఞానం...

### ఉత్సాహంగా జిల్లాస్థాయి యోగా పోటీలు
### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ /నవంబర్ 02(జనం రిపోర్టర్): అలసటను దూరం చేస్తూ మానసిక దృఢత్వాన్ని అందిస్తూ, నిత్య నూతన ఉత్సాహాన్నిచ్చే యోగలో జిల్లాలోని ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా శిక్షణ వచ్చే నూతన సంవత్సరం నుండి నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.జిల్లా క్రీడలు యువజన శాఖ, యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని నేటి సమాజంలో వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం,యోగా చేయడం తప్పనిసరి అన్నారు. తనకు యోగా అంటే అమిత అభిమానమని అవకాశం ఉంటే క్రీడాకారిణీగా, కనీసం జట్టుకు మేనేజర్ గానైనా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఉందని అభిలాషించారు.30 ఏళ్ళ వయసు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయాలేదో, ఏమి చేయలో యోగా చెబుతుందన్నారు. పాఠశాలలు, ఇళ్లలో పిల్లలు కేవలం ధ్యానానికే పరిమితం కాకుడదని, యోగాతో అనంత ప్రతిభ సొంతం చేసుకోవాలన్నారు. చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు చూస్తే ఆనందం, గర్వంగా ఉందన్నారు. వీరిలో ఎముకలు , కండరాలు ఉన్నాయా అనే సందేహంతో రబ్బర్ బాండ్ లా సాగుతూ చేసిన యోగాసనాలు చిన్నారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఇటీవల జరిగిన జాతీయస్థాయిలో జిల్లాకు చెందిన దీపక్ కు స్వర్ణ పతకం సాధించిన స్ఫూర్తితో జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలన్నారు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ



నవ్వడం కూడా యోగాలో ఒక భాగమని తెలిపారు, కరోనా సమయంలో యోగా చేయడం వలన చాలామంది ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్నారని మరో అతిథి అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు.జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎక్కువ పోటీల్లో పాల్గొంటే తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో యోగా అభివృద్ధికై విశేషంగా కృషి చేస్తున్న కలెక్టర్ కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్వర్ణ పతక విజేత దీపక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి సుధాకర్, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి, కోచ్ లు వి కిష్టయ్య రామకృష్ణ, మల్లేశ్వరి, ఉప్పాల శ్రీనివాస్ ఆనంద్ కిషోర్ బి సుష్మ ప్రశాంత్ కోటేశ్వరరావు ప్రవీణ వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య శ్రీనివాస్ నారాయణ ఉపాధ్యాయులు సహ క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 300 మంది ఉద్యోగస్తులు క్రీడాకారులు 8-17, 17-21, 21-30, 30-50, 50o వయసు విభాగాపు పోటీల్లో పాల్గొన్నారు. సమావేశానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ పోటీలో విజేతలకు కలెక్టర్ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

### ఆకట్టుకున్న కలెక్టర్ తల్లి

ఆమె కరీంనగర్ జిల్లా కలెక్టర్ మాతృమూర్తి ప్రవ మయి ఆచార్య యోగ పై ఉన్న మక్కువతో ఓ సాధారణ క్రీడాకారిణిగా పోటీలో పాల్గొంది. నిత్యం తాను వేస్తున్న ఆసనాలను పోటీల సందర్భంగా తనలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక దొరికిందని అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అద్వితీయ ప్రతిభ కనబరుస్తూ ఏకంగా రజత పతకాన్ని కైవసం చేసుకోవడమేగాక తన కూతురు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా జ్ఞాపిక తీసుకోవడం సర్వత్ర ఆకట్టుకుంది. ఇది తమ జీవితంలో మరుపురాని ఘట్టమంటూ ఇరువురు వ్యాఖ్యానించడం కొసమెరుపు.

# కెమికల్ కారణంగా అస్వస్థకు గురైన రాయల్ మెరైన్ కార్మికులు

రేపల్లె /నవంబర్ 02(జనం రిపోర్టర్): నిజాంపట్నం రాయల్ మెరైన్ రొయ్యలు ప్రాసెసింగ్ కంపెనీలో యాజమాన్యం నిర్లక్ష్యంవల్ల కెమికల్ లీకేజ్ తో ప్రమాదానికి గురై హాస్పిటల్ లో ఉన్న కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలి,నష్టపరిహారం చెల్లించాలి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై కేసు నమోదుచేయాలని... సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ డిమాండ్లి... నిజాంపట్నంలో ప్రభుత్వ హాస్పటల్ వద్ద సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం రోజువారి ఉపాధిలో భాగంగా 500మంది మహిళా కార్మికులు నిజాంపట్నం చుట్టుపక్కల కర్లపాలెం, బాపట్ల,పిట్లవానీపాలెం మండలాల్లోని వివిధ గ్రామాల పేదమహిళలు ఎప్పటిలాగానే రొయ్యలు ప్రాసెసింగ్ కంపెనీలో తోడేలు తీయటానికి రావడం జరిగింది. యాజమాన్యం నైపుణ్యములేని సూపర్వైజర్స్ ని ఉపయోగించడం వల్ల క్లీనింగ్ చేయటానికి అవసరమైన కెమికల్ కాకుండా మరో ప్రమాదమైన కెమికల్ ఉపయోగించడంతో కార్మికులు ఊపిరి తీసుకోలేక సుమారు 10మంది షెడ్డు లోపలే పడిపోయానా, యాజమాన్యం కార్మికులతో మేస్త్రులు ద్వారా లోపల పనిచేయించడంతో 30 నిమిషాల వ్యవధిలోనే మరో150 మందికి పైగా అనారోగ్యం పాలైయారు ఈ ఘటన కేవలం యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఎటువంటి కార్మికచట్టాలను,జాగ్రతలు పాటించకపోవడం వల్లే జరిగింది. హడావిడగా నిజాంపట్నం హాస్పిటల్ కి సుమారు 200మంది కార్మికులునీ తీసుకొచ్చారు,4గురుని ఎమర్జెన్సీ నేపథ్యంలో గుంటూరు వివిధ హాస్పిటల్ కి పంపించారు,కొద్దిమంది పిట్లవానీపాలెం హాస్పిటల్ దగ్గర ఆక్సిజన్ అందించటం ద్వారా పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డారు,



ఈ నేపద్యంలో పరామర్శించటానికి వచ్చిన జిల్లా కలెక్టర్ జి.మురళి కృష్ణ గారికి సిఐటియుగా కార్మికులు అందరికీ మెరుగైన వైద్యం అందించాలని,హాస్పటల్లో వైద్యం పొందుతున్న వారికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టపరిహారం చెల్లించాలని,ఈరోజు డ్యూటీకి వచ్చినా కార్మికులందరికీ ఆరోగ్యం పూర్తిగా బాగుపడే వరకు యాజమాన్యం బాధ్యత తీసుకోనీ విత్తనాలు చెల్లించాలని వినతిపత్రం అందించారు,నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని,పోలీస్ కేసు నమోదు చేయాలని స్థానిక రూరల్ సీఐ గారినీ కోరటమైంది,ఫ్యాక్టరీలో ఎటువంటి నిబంధనలు అమలు జరగకపోవటం వల్లే ఫ్యాక్టరీలో కనీసం కార్మికులకు గుర్తింపుకార్డులు లేవు,ఈఎస్ఐ,పిఎఫ్ లేదు మెడికల్ ఎమర్జెన్సీకి అవసరమైన హెల్త్



చెకప్ విభాగం లేదు కనీసం ఫస్ట్ ఎయిడ్ సదుపాయం కూడా లేదు,ఒక్క నిబంధన అమలు జరగటంలేదు, కార్మికుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న రాయల్ మెరైన్ యాజమాన్యం అని విమర్శించారు, కార్మికులు ప్రశ్నిస్తే తొలగిస్తారు, కొంతమంది మేస్త్రిలని యాజమాన్యం గ్రిప్ లో ఉంచుకుని శ్రమదోపిడీ చేస్తుంది, వేతనం కూడా కొంతమంది కార్మికులకు రోజుకు300కు మించి ఇవ్వని పరిస్థితి, ఈరోజు లోపల ప్రమాదం జరిగినా కార్మికులను బయటకు వెళ్ళనివ్వకుండా కార్మికులతో పనిచేయించడం వల్లే ఈ ఘటన జరిగిందని,ఇది కేవలం యాజమాన్యం యొక్క నిర్లక్ష్యంవల్ల జరిగిందని ఈ యాజమాన్యం అధికార పార్టీ ప్రజాప్రతినిధికి సంబంధించిన బాపట్ల జిల్లా కీలక నేత అవ్వటంతో బాధితులు భయపడుతున్నారు,మరో సారి ఈ రకంగా జరగాకుండా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నేతలు బాధితులతో కలిసి డిమాండ్ చేశారు.పర్యటనకు వచ్చినా కార్మికశాఖ బాపట్ల జిల్లాఅధికారి, మరియు రేపల్లె ఆర్డీవో,డిఎంహెచ్ఓ తదితర అధికారులని కార్మికులకు అందవలసిన సహాయాలపై సీఐటీయూగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు,వివిధ ప్రజా సంఘాల నాయకులు కే.రమేష్,ఎన్. శివశంకర్ ,ప్రహ్లాదుడు,సురేష్ బాబు తదితర మహిళా కార్మికులు పాల్గొన్నారు

# సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే

### సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి.....
### బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్....




రామగుండం /నవంబర్ 02(జనం రిపోర్టర్): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే విజయవంతం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని, ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సమగ్ర కులాల స్థితిగతుల పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అభిప్రాయాల సేకరణ కార్యక్రమం అనంతరం బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. బీసీలకే పరిమితం కాకుండా ఓసిలు, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీ, సంచార జాతుల ఆర్థిక సామాజిక పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం చేపట్టామని అన్నారు. బీసీ కమిషన్ ఎవరి ఒత్తిడులకు గురి కాకుండా ఉన్నది ఉన్నట్లు నివేదిక రూపొందించి సమర్పిస్తామని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేసిన వారు క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని, ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేయాలని చైర్మన్ సూచించారు. జనాభాలో ఆయా వర్గాల జనాభా శాతం నిర్ధారించే బాధ్యత వారి పైనే ఉంటుందని, త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే లో ప్రజలు పాల్గొని వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ విషయాన్ని ఏ కుల సంఘం విస్మరించరాదని అన్నారు. రాజకీయ పార్టీల విధి విధానాలు వేరైనప్పటికీ ఈ కార్యక్రమంలో ఆటంకాలు, అపోహలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. కర్ణాటక లో చేపట్టిన సర్వే వివరాలు 10 సంవత్సరాలు గడిచిన బయట పెట్టలేదని , తెలంగాణలో మాత్రం పారదర్శకంగా సర్వే చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమై దీనిపై



చర్చించిన సమయంలో అడ్వకేట్ జనరల్ సైతం పాల్గొన్నారని తెలిపారు. ప్రస్తుతం తాము ఒక పార్టీకి చెందిన వారం కాదని అన్నారు. కోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. న్యాయ నిపుణుల సలహాల మేరకు బీసీ కమిషన్ కార్యక్రమాలు యాథా విధిగా కొనసాగు తాయని చైర్మన్ తెలిపారు. ఉదయం నుంచి అనేక మంది ప్రతినిధులు వారి విజ్ఞప్తి తెలియజేశారని, కులాల స్థితిగతుల గురించి కమిషన్ దృష్టికి తీసుకుని వచ్చారని అన్నారు.బీసీ కమిషన్ ఆహ్వానం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న 4 జిల్లాల కలెక్టర్లకు కమిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గోడు కలెక్టర్లు నేరుగా తెలుసుకోవడం మంచిదని, సమాజంలో ఉన్న అనేక కులాల గురించి మనకు తెలియదని, ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్నారు. బీసి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రజా ప్రతినిధులు రవీందర్ సింగ్, చెల్లా స్వరూప, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిక మొదలగు ప్రజా ప్రతినిధులు గెస్ట్ హౌస్ కు వచ్చి తమను కలిసి అభిప్రాయాలు తెలియ జేశారని అన్నారు. బిసి కుల గణన తెరమీదకి వచ్చిన తరువాత బీసీ కులాలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, ఓసీలలోని అన్ని కులాలకు సంబంధించి లెక్కలు తేలాలని సర్వే జరుగుతుందని, అందులో భాగంగా బీసీ కమిషన్ సంబంధించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ గురించి వచ్చినప్పటికీ ప్రజల స్థితిగతుల గురించి అందించిన అభిప్రాయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. కులాలకు సంబంధించిన జనాభా, జీవన స్థితిగతుల వివరాలను రాబోయే 3,4 రోజులలో ప్రారంభమయ్యే కులాల సర్వేలో స్పష్టంగా అందజేయాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలు, డిమాండ్స్ నెరవేరాలంటే క్షేత్రస్థాయిలో జరిగే సర్వేలో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఎన్యుమరేటర్లకు సహకరించి సమగ్ర సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ లు కోయ శ్రీహర్ష, సందీప్ కుమార్ ఝ, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోదొడ్డిలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



రాజవొమ్మంగి **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోదొడ్డి గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు అనంతరం లోదొడ్డి ఆశ్రమ పాఠశాల హాస్టల్ విద్యార్థులకు మలేరియా,హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ విద్యార్థులు పౌష్ఠికాహారం తీసుకుని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది భవానీ,చిన్నాయమ్మ,లక్ష్మి,శ్యామ్యూల్,రాంబాబు ,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# రైతుల వద్ద నుంచి ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు....

## 48 గంటల వ్యవధిలో ధాన్యం చెల్లింపులు పూర్తి చేయాలి.....

## ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....




రామగుండం **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** రైతులు వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోగా మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు. సోమవారం నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ప్రతిరోజు వాతావరణ శాఖ సూచనలు అందజేయాలని, అకాల వర్షం వల్ల పంట ఎక్కడ నష్టం కలగకుండా చూడాలని అన్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని, రైతులకు ప్రభుత్వ లక్ష్యం ప్రకారం 48 గంటలలోగా దాన్యం డబ్బులు అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ఎక్కడ దాన్యం కోతలు ఉండడానికి వీలులేదని, దానం నాణ్యతను కొనుగోలు చేసే సమయంలోనే పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మద్దతు ధరకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యం: బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి



అమరచింత నర్వ వనపర్తి జిల్లా **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** గ్రామీణ ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీని పసిస్టంగా చేసి రాబోయే సంస్థ గత ఎన్నికల్లో బిజెపిని విజయ పదంలో నడిపిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. ప్రాథమిక సభ్యత్వం లో భాగంగా శనివారం దారంపేట జిల్లా నర్వ మండలంలోని లంకాల గ్రామంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.బీజేపీ ప్రాథమిక సభ్యత్వంలో భాగంగా ఈరోజు నర్వ మండలం లంకల్ గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతావని ఎలా అభివృద్ధి చెందుతున్నది ప్రజలకు తెలియజేస్తూ, 100 మందికి పైగా బీజేపీ సభ్యత్వం చేయించారు. ఇట్టి కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు స్వామి,రాజా రెడ్డి,విజయరాము,రాజశేఖర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి,తిరుపతయ్య,రాము తది తరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో చేపూరి వంశీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు బిస్కెట్స్ పంపిణీ



పొదిలి **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** చేపూరి వంశీ పుట్టినరోజు తన పుట్టినరోజు తరపున వారి కుటుంబ సభ్యులు నిరుపేదలకు చాక్లెట్స్ బిస్కెట్స్ పంపిణీ చేయమని ఇవ్వడం జరిగింది ఈ బిస్కెట్స్ ని పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధ, గుంజి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల



పొన్నూరు **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామానికి చెందిన జంపాని సురేష్ కు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ రూ 3.4 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును శనివారంఅందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు సురేష్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చు పెట్టి చికిత్స చేయించుకున్నానని సీఎం సహాయ నిధి కోసం ఎమ్మెల్యే నరేంద్రను కలిసి అడిగితే వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తనకు ఆర్థిక సహాయం అందించారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# జిల్లాలో నవంబర్ 4 నుండి తప్పనిసరిగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** శనివారం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన వరి ధాన్య సేకరణ, సిఎంఆర్ పై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రెటరీ డి.ఎస్.చౌహాన్, ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యం సేకరణకు రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేసి దొడ్డు, సన్న బియ్యం




రకాలను వేరువేరుగా సేకరించాలని అధికారులకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... నవంబర్ 4వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు త్రాగునీరు, టెంట్లు, గోనె సంచులు, టార్పాలిన్ షీట్ లను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని గుర్తించే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని వేరువేరుగా సేకరించి మార్గదర్శకాలకు అనుగుణంగా గుర్తులను సూచించాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిప్యూటీ డిఆర్డిఓ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 2024-25 సీజన్ కు వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** వికారాబాద్ జిల్లా లోని వివిధ గ్రామాల పరిధిలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 1.05,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఒంగోలు చేసేందుకు సంకల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పిఎసిఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం, 18 కేంద్రాల్లో సన్న రకం వరి కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఎండబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన సూచించారు. రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# విజ్ఞాన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు దుస్తులు పంపిణీ



పొన్నూరు **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దాములూరు, చిలుకూరు గ్రామాల్లోని వరద బాధితులకు రూ. 10 లక్షల విలువగల దుస్తుల కిట్లు పంపిణీ చేశామని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఇటీవల వరద ప్రాంతాల్లో ముంపుకు గురైన దాములూరు గ్రామంలోని 850 కుటుంబాలకు, చిలుకూరు గ్రామంలోని 400 కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. బాధితులకు అందజేసిన దుస్తుల కిట్లో చీర, పంచ, 2 టవళ్లు, దుప్పట్లు పెట్టి పంపిణీ చేశామన్నారు. ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన 400 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. విద్యార్థులను ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా వారిలో సేవాగుణం, సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. అంతేకాకుండా క్రమశిక్షణ, అంకితభావం, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, తక్షణ నిర్ణయాలు తీసుకోవడం, నాయకత్వ లక్షణాలు పెరిగి జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి ఉపయోగపడతాయన్నారు. దుస్తుల కిట్లు అందుకున్న దాములూరు, చిలుకూరు గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వరద సహాయక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, ఆధిపతులు అభినందించారు.

# నేడే మాలల ఐక్యత మహాపాదయాత్ర

## ఐక్యత ఆత్మీయసభ పాదయాత్రను విజయవంతం చేయాలి

## మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య



చొప్పదండి **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** చొప్పదండి మాల మహానాడు మండల సంఘంలో మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో బాగంగా మాలల ఐక్యత సమ్మేళ సభ కన్వీనర్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్,మాల మహానాడు సంఘ జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి మధ్యాహ్నం 2గంటలకు కరీంనగర్ జిల్లా లోని మాలల దరితో ఆత్మీయ ఐక్యత సమ్మేళన సభను జిల్లా కేంద్రంలోని పద్మనాయకకళ్యాణమంటపంలో నిర్వహించబడునని అన్నారు.ఈ సభలో ఎస్సీ ఎస్టీల ఐక్యతను దెబ్బతీసి రాజ్యాధికారానికి దూరం చేయాలనే కుట్రలో బాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని ప్రలందరికి తెలియజేయాలనే దృఢ సంకల్పంతో తన మాలల మహా పాదయాత్ర భద్రాచలంలో అక్టోబర్ 26న ప్రారంబమై%శీ%ది,నవంబర్ 10న కరీంనగర్ జిల్లా కేంద్రం గుండా సాగనున్నందున అన్ని గ్రామాల మాలలందరిని ఘనంగా స్వాగతిస్తూ... ప్రతిఒక్కరూ పాల్గొని ఐక్యతను చాటి, అభివృద్ధికి పునాదులు వేసే లక్ష్యంతో పాల్గొని ఐక్యత ఆత్మీయసభ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, కార్యదర్శి తాళ్ళ వెంకటేష్, ఉస్మానియా విద్యార్థి పండుగ భాను తేజ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, కోఆర్డినేటర్ దామెరె సత్యం, గిరి, అర్నకొండ అధ్యక్షుడు కాటం శంకర్, గొలిపెల్లి మోహన్, సంభోజ్ రాజేష్, ఆంజనేయులు, నరేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి జ్యోతిభవన్‌లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించిన ఎన్టిపిసి అధికారులు....



రామగుండం **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** రామగుండం:నవంబర్ 02. రామగుండం ఎన్టిపిసి జ్యోతిభవన్‌లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించిన ,ఎన్టిపిసి అధికారులు ఒ - ఎం జిఎం అలోక్, తెలంగాణ ప్రాజెక్టు వర్క్ మెయింటెనెన్స్ జి ఎం తిరుపతి, హెడ్ ఆఫ్ హెచ్ఆర్ సురేష్, జిఎం ఆపరేషన్ సికధర్, సి ఎస్ ఆర్ హెచ్ అర్ సంజయ్ సాహు, యుగేందర్ లు ఎంపీ గడ్డ వంశీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ ఎన్టిపిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, ఎన్టిపిసి అధికారులు ఎంపీ గడ్డ వంశీకృష్ణ కి తెలంగాణ ప్రాజెక్టు వర్క్ అండ్ ఎం జి ఎం గురించి వివరించారు. ఎంపీ గడ్డ వంశీకృష్ణ ఎన్టిపిసి అధికారులతో సమావేశం నిర్వహించడం ద్వారా, తెలంగాణ ప్రాజెక్టు వర్క్ అండ్ ఎం జి ఎం గురించి వివరించారు. ఎంపీ వంశీకృష్ణ ఎన్టిపిసి అర్ ఈడి, జి ఎం తో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా మొదటి ప్రాధాన్యతగా స్థానికులను నియమించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



# ఎమ్మెల్యేలకు విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ వినతి....



రామగుండం **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ చేసి కోరింది. ఈ మేరకు శనివారం పెద్దపల్లి లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లకు ఆర్టిజన్లు సమస్యలను వివరించారు. అర్హులైన వారిని ఆయా విభాగాల్లో భర్తీ చేసి, పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్,విజయరమణా రావులు విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు, పెద్దపెల్లి జిల్లా విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కిషన్ రెడ్డి, ఖలీమ్, ఎల్లయ్య, రఘు,మట్ట రాజు,తిరుపతి తెలిపారు.

# చిన్నారి శైలజ కుటుంబానికి పది లక్షలు ఆర్థిక సహాయం.



పొన్నూరు **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** గత మూడు నెలల క్రితం పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెంలో పేరిపోగు శైలజ అనే విద్యార్థిని హత్య గావింపబడినది. ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ చిన్నారి కుటుంబానికి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. శనివారం గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు, పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ చేతుల మీదగా హతురాలి కుటుంబానికి అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజు, నారాయణ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రూత్ రాణి , ఎంపీపీ సాహితీ కిరణ్ , వైస్ ఎంపీపీ పసుపులేటి శ్రీనివాసరావు, పల్లి కోటేశ్వరరావు , ఎంపీటీసీలు విజయకుమార్ , జైపాల్ రెడ్డి , బండి బాబు ,సొసైటీ మాజీ చైర్మన్ చందు సాంబశివరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శలపాడు గ్రామ సర్పంచ్ కి అంబటి పరామర్శ



పొన్నూరు**/నవంబర్ 02(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం శలపాడు గ్రామ సర్పంచ్ మన్నెం వేణు అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సర్పంచ్ వేణు గృహానికి ఆ పార్టీ శ్రేణులతో కలిసివెళ్లి సమర్పించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సాహితీ కిరణ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ రూత్ రాణి ఎంపీటీసీ ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు , సొసైటీ మాజీ చైర్మన్ చందు సాంబశివ రావు, మండల నాయకులు పెదమస్తాన్ గారు, పరిస పూర్ణ చంద్ర, కాసు ఈశ్వర్ రెడ్డి, పోతురాజు, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ**/నవంబర్ 02(జనం రిపోర్టర్):** గత ప్రభుత్వం రోడ్లను పూర్తిగా నిర్వీర్యం చేసింది.ఎక్కడ చూసినా గుంతల రోడ్లు దర్శనమిస్తున్నాయి.రోడ్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయించింది.కూటమి ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి ప్రభుత్వంలో ఏపీలో రోడ్లకు మహర్దశ కల్పిస్తామని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. చందర్లపాడు మండలం చందర్లపాడు - పొక్కునూరు ప్రధాన రహదారి మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వచ్చే సంక్రాంతి నాటికి రూ. 800 కోట్లతో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ.300 కోట్లు కూడా కనీసం రోడ్లకు జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. గత ఐదేళ్ల పాలనలో అధ్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవడం, వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూశామని అన్నారు. జగన్ పాలనలో మ్యాప్‌ని చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి జగన్ దిగజార్చారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

### గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని
## ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల





పొన్నూరు /నవంబర్ 02(జనం రిపోర్టర్): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పొన్నూరు పట్టణ నిడుబ్రోలు కల్పనా బిల్డింగ్ సెంటర్ వద్ద ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ , పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు వైసిపి పాలనలో ఆగిపోయిన అభివృద్ధి జగన్ సీఎంగా ఉన్న సమయంలో బటన్ నొక్కుడు పేరుతో విడుదల చేసిన నిధులు ఎవరి ఖాతాలో పడ్డాయో తెలియడం లేదంటూ ఎద్దేవా చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో సైతం అన్ని రకాలుగా అభివృద్ధి పనులు ఆగిపోయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో 66 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి 3.60కోట్లు నిధులు విడుదల అయ్యాయన్నారు. జూపూడి, సీతారామపురం గ్రామాల్లో పనులకు 80 లక్షలు,పొన్నూరు పట్టణంలో 6.10కోట్లు తో చేపట్టిన రహదారి పనులు పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.చేబ్రోలు కొమ్మమూరు కెనాల్ పై చేపట్టిన వంతెన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పొన్నూరు పాండ్రపాడు రోడ్డు 1.86కోట్లతో, పొన్నూరు చందోలు రోడ్డు 3.50 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టాలని కోరడం జరిగింది.పొన్నూరు బాపట్ల రోడ్డును జాతీయ రహదారి కింద మార్చి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జస్టిస్ లక్ష్మణరావుకు నివాళులర్పించిన అంబటి





పొన్నూరు /నవంబర్ 02(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ మండలం వెల్లలూరు గ్రామంలో శనివారం అలహాబాద్ హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి కీర్తిశేషులు జస్టిస్ అంబటి లక్ష్మణరావు సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభలో పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ జస్టిస్ లక్ష్మణరావు న్యాయవ్యవస్థకు మంచి పేరు తేవడమే కాక ప్రజాసేవ కూడా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న నవంబర్ 07వ తేదీన జాతీయ సెమినార్ ను విజయవంతం చేయండి..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం/నవంబర్ 02(జనం రిపోర్టర్): మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య)(యంసిపిఐ.యు), రివల్యూషనరి మార్క్సిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్ యం పి ఐ)ల ఆద్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కో-ఆర్డినేషన్ కమిటీ(సీసీసీ) సమావేశం లు నవంబర్ 5,6,7 తేదీలలో హైదరాబాద్ బాగ్ లింగం పల్లి ఓంకార్ భవన్ లో జరుగుతున్న సందర్భంగా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న ఉదయం 10-30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మతోన్మాద కార్పొరేట్ శక్తుల ప్రమాదం వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పిలుపు నిచ్చారు. 02-11-2024 మియాపూర్ డివిజన్ ఎం ఎ నగర్ లోనీ పార్టీ కార్యాలయం ముందు పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ గోడ పత్రిక(పోస్టర్) ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ దేశం లో కమ్యూనిస్టు పార్టీ లు ఐక్యంగా లేక పోవటం వలన దేశ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అణిచివేత కు గురై పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది అని వీటికి మరింత ఆజ్యం పోసినట్టుగా కేంద్రం లో అధికారంలో ఉన్న మైనారిటీ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తున్నది అని దేశం లో 80%, ఉన్న హిందూ ప్రజలపై జి యస్ టి పేరుతో, రైల్వే రంగం ప్రైవేటీకరణ పేరుతో, యల్ ఐ సి, రక్షణ రంగం, విమాన యానం,ఓడ రేవులు, చివరి కి యుద్ధ రంగంలో వాడుతున్న పరికారాలను కూడా కార్పొరేట్ సంపన్న వర్గాల కు ఆదాని, అంబానీ లకు అప్పచెప్పి, 78 సంవత్సరాల కాలం నుంచి ఉన్న విదేశాంగ విధానాన్ని కూడా దెబ్బ కొట్టేందుకు కూడా వెనుకాడడం లేదు అని అందులో బాగంగా నే ఆదాని ఏరో అండ్ డిఫెన్స్ కంపెనీ హెర్మస్ 900 అనే డ్రోన్లను ఇజ్రాయెల్ కు సరపరా చేస్తు ఈ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతున్న ది. ఈ కార్పొరేట్ వర్గాల దోపిడీ యదేచ్ఛగా సాగేందుకు ఫాసిస్టు విధానాలను అనుసరించి ప్రజా పోరాటాల ను ఉద్యమాలను అణిచి వేస్తున్నది అని దీనికి ప్రజా పక్ష పార్టీలు అయిన కమ్యూనిస్టు పార్టీ లు తగిన ఐక్య కార్యాచరణ తో ముందుకు వెళ్ళుటకు యంసిపిఐ(యు)- ఆర్ యం పి ఐ ల ఆద్వర్యంలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ సెమినార్ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ స్ఫూర్తితో నవంబర్ 7 వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10-30 నిమిషాల కు ప్రారంభం అయి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది అని దీనికి వామపక్ష మేదావులు, విద్యావంతులు, ప్రజాతంత్ర వాదులు,యువతవిద్యార్థి, కార్మిక సకల వర్గాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ, డి మధుసూదన్, బికె నారాయణ, ఆకుల రమేష్, పాల్గొన్నారు..

## చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే కల్పించాలి



హసన్ పర్తి మండలం /నవంబర్ 02(జనం రిపోర్టర్): తాటిపాముల వెంకట్ రాములు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సమాజంలో తరతరాలుగా వివక్షతకు అణచివేతకు పీడనకు ఆర్థిక వెనుకబాటుతనానికి గురి అవుతున్న వెనక బాటు బిసి తరగతులకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించడం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా అవకాశాలు కల్పించి వెనుకబడిన కులాల్ని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని శనివారం రోజున అనుమకొండ కలెక్టరేట్లో బీసీ కమిషన్ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పాల్గొని డిమాండ్స్ పత్రాన్ని సమర్పించి మాట్లాడుతూ దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా భాగస్వాములుగా కాకుండా పాలకులు తీవ్ర వివక్షతతో చూడడం మూలంగా అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ వర్గాలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది రాష్ట్రంలో కుల గణన సమగ్రంగా నిర్ణీత కాలంలో చేసి అన్ని కులాల లెక్కలు తేల్చి ఆకుల జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలని విదేశీ విద్య పతాకానికి చెల్లిస్తున్న ఇరవై లక్షలని 30 లక్షలకు పెంచి బకాయిలను వెంటనే విడుదల చేసి విదేశీ విద్యను ఆర్థిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులను ఆదుకోవాలని జీవో నంబర్ 28 వెంటనే రద్దు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని జనాభా ఆధారితంగా బడ్జెట్లు కేటాయించాలని బీసీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ఎస్సీ, ఎస్టీ తరహా అట్రాసిటీ చట్టాన్ని చేసి అమలు పరచాలి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ దేశ జనగణంలో కులగనను కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు రాష్ట్రము ఒత్తిడి చేయాలని రిజర్వేషన్ కేటగిరిలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చును ప్రభుత్వమే భరించాలని బీసీ కమిషన్కు సిఫారసు చేస్తూ మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో తాటిపాముల వెంకట్ రాములు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయండి

### పుట్ట రవి మాదిగ పిలుపు



హసన్ పర్తి మండలం /నవంబర్ 02(జనం రిపోర్టర్): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని 55వ డివిజన్ భీమారంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సంగాల విక్టరీబాబు అధ్యక్షతన మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి భారతదేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిల ధర్మాసనం తో కూడిన ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడవడం జరిగింది ఆగస్టు ఒకటో తారీకున వచ్చినటువంటి జడ్జిమెంట్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో నేనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది కానీ కమిటీల పేరా కాలయాపనతోని వర్గీకరణ అమలు చేయకుండానే మొన్నటికి మొన్న డీఎస్సీ నియామకాల ఉత్తరువులను ఇవ్వడం జరిగింది అంటే రేవంత్ రెడ్డి,మాల సామాజిక వర్గానికి తలవంచి మనం కష్టపడితే తెచ్చుకున్న సుప్రీంకోర్టు ధర్మసానాన్ని పక్కనపెట్టి అమలు చేయకుండా జాప్యం చేయడం వలన జిల్లాలోని మాదిగ మాది ఉప కులాలు మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈనెల 4వ తారీఖున జరగబోవు మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి జిల్లాలోని అన్ని పార్టీల మాదిగ రాజకీయ నాయకులు మరియు మేధావులు డాక్టర్స్ లాయర్స్ నిరుద్యోగులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్రము మెడలు వంచి రాష్ట్ర ప్రభుత్వం మీద యుద్ధం చేసి వర్గీకరణ అమలు చేయించడంలో మాదిగలమంతా మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంగాల విక్టరీబాబు మాట్లాడుతూ హసన్ పర్తి మండలం లో అన్ని ఊరులో నుండి ఇంటికి ఇద్దరి చొప్పున కదాలాలని కోరారు ఊరురా నుండి డప్పు వాయిద్యాలతో ప్రతి ఒక్కరు కదిలి రావాలని మాదిగలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేకల రమేష్,బోడ యుగేందర్,రాజరాపు భిక్షపతి,పుల్ల నరేష్,తాళ్ల రమేష్,సంగాల కోటేశ్వర్,సంగాల కిషన్,ఇల్లందుల శోభనబాబు,సంగాల పరమేష్,సంగాల అశోక్,సంగాల రమేష్ హెూంగార్డ్,రేణుకుంట్ల సురేష్,పెండ్యాల వీనసు, సదిరం ప్రశాంత్,పుట్ట భిక్షపతి,సంగాల రమేష్,సంగాల సుధాకర్, సంగాల పాలు,సంగాల సనత్,సంగాల అఖిల్,అరికిళ్ల నాగరాజు,సంగాల రాకేష్,సంగాల అనిల్,సంగాల రాజు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతుందన్న సిపిఎం నాయకుల ఫిర్యాదు మేరకు హైడ్రా డిప్యూటీ కలెక్టర్ మాదాపూర్ లో పర్యటన..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం/నవంబర్ 02(జనం రిపోర్టర్): ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ లోని 41/14 సర్వే నంబర్లు జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్. సిపిఎం నాయకులు శోభన్, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోరుతూ వివరాలు తెలపగా తమ శాఖ నుండి చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఏ విధంగా జరుగుతుందో డిప్యూటీ కలెక్టర్ కు వివరించిన సిపిఎం జోన్ కార్యదర్శి చల్లా శోభన్ జోన్ సభ్యులు కొంగరి కృష్ణ. సీతారామయ్య. మాణిక్యం. వరుణ్. శ్రీనివాస్. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శోభన్. మాట్లాడుతూ శేర్లింగంపల్లి మండలం పరిధిలోని ఖానా మెట్ విలేజ్ లో 41/14 సర్వే నంబర్లు మొత్తం 250 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం వివిధ సంస్థలకు కేటాయించింది అని తెలిపిన సిపిఎం శోభన్.సుమారుగా 70 ఎకరాల భూమి ఇంకా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ అనేక పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వ భూములనే లక్ష్యంగా చేసుకుంటూ ప్రైవేటు సర్వేనెంబర్లు వేసి 41/14లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిచ్చిన సిపిఎం నాయకులు. గతంలో రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటున్న సిపిఎం నాయకులు.ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా కమిషన్ సభ్యులు ఈరోజు పర్యటించడం తమ పోరాటానికి బలాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. హైడ్రా పై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని ప్రభుత్వ భూముల రక్షణ కోసం హైడ్రాకు తమ పార్టీ వైపు నుండి సంపూర్ణ సహకారం ఉంటుందన్న సిపిఎం..

### సంక్రాంతి పండుగ లోపు రహదారులలో
## ఉన్న గుంతలను పూడ్చివేయాలి



రేపల్లె /నవంబర్ 02(జనం రిపోర్టర్): గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రహదారులన్నీ చెరువులను తలపించే విధంగా గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తన సోదరుడు మంత్రి అన్నగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గంలో అన్ని రహదారులు గుంతలు లేకుండా చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు ఈ సందర్భంగా నెల్లూరు పాలెం ఇసుకపల్లి చెరుకుపల్లి మండలం నగరం మండలం నిజాంపట్నం మండలాల్లో రహదారుల గుంతలు పూచేందుకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగలోపు గుంతలన్నీ పూచాలని ప్రభుత్వం ఆదేశించిందని దానికి అనుకూలంగా పనులను చేపట్టడం జరుగుతుందన్నారు రహదారులు అభివృద్ధి చెందితే రవాణాకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు పంతాని సాయికుమార్ తాత ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

### బినామీ ఫామ్ హౌస్ లపై తక్షణమే
## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



హసన్ పర్తి మండలం /నవంబర్ 02(జనం రిపోర్టర్): అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు ఫామ్ హౌస్ లు అడ్డాలు.హైదరాబాద్ నగరము శివారు ప్రాంతాలు పబ్బులు వీటి బినామీ యజమాని కేటీఆర్ నాటి తెలంగాణ సర్కారు పబ్బుల్లో డ్రగ్స్ అసాంఘిక కార్యకలాపాలకు బీజం వేసి కుటుంబాలు చిన్న భిన్నమైన అనేక సమస్యలు విధితమే దానిలో భాగమే అనేక కుటుంబాలు చిన్న భిన్నం అయినా వీరి ఫామ్ హౌస్ లో చేయని అరాచకాలు లేవు ఎప్పుడు ఎవరిని ఏం చేస్తారో తెలియదు.వీరి చర్యలు తెలియకుండా అనేక సంఘటనలు జరిగినవి దీనిలో కేసీఆర్ ప్రభుత్వం గతంలో ప్రభుత్వ అధికారులను చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు వినియోగించినందుకు వారు ఏమైనారో చూశారు అలాగే లిక్కర్ మాఫియా ఢిల్లీ మందు కవిత గతంలో కేసీఆర్ సర్కార్ వీరి కుటుంబాలతో ఏర్పాటు చేసిన ఫామ్ హౌస్ ల పై విచారణ జరిపి దీనిలో జరిగిన ప్రతి సంఘటనలను చట్టపరమైన చర్యలు తీసుకొని ఫామ్ హౌస్ లను లేకుండా చేయాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు కేటీఆర్ బావమరిది రాజు పాకాల తన డ్రగ్స్ వ్యాపారాన్ని విస్తరించడంలో భాగంగా వీరి సొంత ఫామ్ హౌస్ ల చాటు నా దొంగతనముగా వీరు చేస్తున్న దుశ్చర్యలు బయటపడడం వలన వీరు తప్పులు కప్పిపుచ్చుకోవడానికి మా కుటుంబ సాంప్రదాయ ప్రకారం విందు వినోదాలు చేసుకుంటున్నామని వారు చేసే డ్రగ్స్ వ్యాపారం దొంగతనం బయటపడకూడదని ఎన్ని వితండవాదాలు చేసిన తప్పుకు శిక్ష తప్పదు డ్రగ్స్ లిక్కర్ అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలైన హరీష్ రావు కేటీఆర్ కేసీఆర్ ల ఫామ్ హౌస్ లను వీరి బినామీ ఫామ్ హౌస్ లను తక్షణం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పి కోరుకుంటున్నాం.మీ శ్రేయోభిలాషి.శనిగరపు వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి

## అక్క చెల్లెమ్మలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు



నార్పల/నవంబర్ 02(జనం రిపోర్టర్): అక్క చెల్లెమ్మల కుటుంబాల్లో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని టిడిపి సీనియర్ నాయకురాలు పొన్నతోట వనజాక్షి పేర్కొన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో శనివారం మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ డిటి చంద్రకళ, ఈఓఆర్డి శైలజరాణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తుందన్నారు.28 సంవత్సరాల క్రితమే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు వంటగది కష్టాలను తొలగించేందుకు అతి తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్ లను ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు, వీఆర్వో శివరాం, పంచాయతీ కార్యదర్శి శ్యామల, భారత్ గ్యాస్ ప్రతినిధి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కష్టంలో ఉన్న ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం



నార్పల/నవంబర్ 02(జనం రిపోర్టర్): పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకున్ని, కార్యకర్తను కాపాడుకుంటామని వైఎస్సార్సీపీ నేత, మాజీ ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శింగనమల మండలంలోని నిదనవాడ గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు సునీతమ్మ భర్త రామాంజనేయులు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఈ కుటుంబాన్ని ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించి, లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ఈ సందర్భంగా అందించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్సీపీ కార్యకర్త ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రొయ్యల ప్రాసెసింగ్ కార్మికులకు స్వల్ప అస్వస్థత



రేపల్లె /నవంబర్ 02(జనం రిపోర్టర్): బాధితులను పరామర్శించిన కలెక్టర్ వెంకట మురళి, అనగాని శివప్రసాద్, అర్ డి ఓ రామలక్ష్మి నిజాంపట్నం మండలంలో రొయ్యల ఫ్యాక్టరీలో యాసిడ్ విపరీతంగా పడి మంటలు చెలరేగటంతో ఆ మంటలపై ఫ్యాక్టరీ సిబ్బంది నీరు చల్లగానే గ్యాస్ ఫామ్ఐ ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది మరియు రొయ్యలు ప్యాకింగ్ చేయడానికి వచ్చిన మహిళలు అస్తతకు గురై హాస్పిటల్ పాలైన సంఘటన ఈ రోజు నిజాంపట్నం పంచాయతీలో జరిగింది.బాధితులు, మరియు ఫ్యాక్టరీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం పంచాయతీ గోకర్ణమఠం గ్రామంలో మెరైన్ రొయ్యల ఫ్యాక్టరీ లో ప్రతిరోజు 200 నుండి 400 మంది ఫ్యాక్టరీలు రొయ్యలు ప్యాకింగ్ చేసే నిమిత్తం మండలంలోని మరియు ఇతర



ప్రాంతాల నుండి మహిళలు వచ్చి ఫ్యాక్టరీలో పని చేసి వెళ్తూ ఉంటారు ఈ క్రమంలో ఈ రోజు అదే మాదిరిగా ఫ్యాక్టరీలో రొయ్యలు ప్యాకింగ్ చేసే సమయంలో పక్కనే ఉన్న యాసిడ్ పెద్ద మొత్తంలో కింద పడిపోగా పడిపోయిన యాసిడ్ పై అక్కడ ఉన్న సిబ్బంది నీరు జల్లటంతో అది పెద్ద మంటలు లేవటంతో ఫ్యాక్టరీలో దట్టమైన పొగలు అల్లుకోవటంతో అక్కడ ఉన్న సిబ్బంది మరియు మహిళలు ఆ వాసనకు అస్తతకు స్పృహ తప్పి క్రింద పడిపోయారు కొంతమంది ఫ్యాక్టరీ బయటకు పరుగులు తీశారు. ఈ క్రమంలో ఆ ప్రాంతమంతా భయంకర వాతావరణ కి గురైంది పడిపోయిన మహిళలను నిజాంపట్నం సామూహిక వైద్యశాలలో కొంతమంది చికిత్స పొందుతున్నారు మరియు కొంతమంది పిట్లవారిపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి , అనగాని శివప్రసాద్ రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి మరియు మోపిదేవి వెంకట హరినాథ్ బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ గూ శ్రీనివాసరావు అంతా నీ మురళీధర్ జడ్పిటిసి ఎన్ సుబ్బయ్య పరామర్శించి ఫ్యాక్టరిని సందర్శించడం జరిగింది

## బిసి డిక్లరేషన్ అమలు చేసి
## బీసీల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాం
### వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి/**నవంబర్ 02(జనం రిపోర్టర్):** వికారాబాద్ పట్టణ ప్రాంతంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (బీసీ కుల గణన ) అంశాలపై జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలోశాసనమండలి విప్ పట్నం. మహేందర్ రెడ్డి ,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ కొంపల్లియాదవ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ కుల గణన దేశానికి రోల్ మోడల్ కావాలి..!!
### కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయండి..!!
### ప్రజాస్వామ్యం పరిణవిల్లేల కులగణన తో ప్రజా ప్రాతినిధ్య రిజర్వేషన్లు..!!
### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/**నవంబర్ 02(జనం రిపోర్టర్):** ఉదయపూర్ డిక్లరేషన్ తో దేశంలో ఎక్కడలేని విధంగా సామాజిక న్యాయం, బహుజనులకు ప్రజాప్రతిని రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్రంలో కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న కుల గణనను ప్రతిష్టాత్మంగా తీసుకొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన సాగిన కుల గణన, సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటి కులగణన సర్వే మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా స్థాయి సన్నాక కార్యక్రమ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్ సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ తదితరుఅన్ని వర్గాల ప్రజలకు ప్రజాప్రతినిధ్యంలో ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమాన ప్రాతినిధ్యం కోసం ఈ సర్వే ఉపయోగపడుతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కుల గణన దేశానికి రోల్ మోడల్ కావాలన్నారు.జెడ్పిటిసి చైర్ పర్సన్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు కొలన్ హన్మంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్ తదితరులు మాట్లాడుతూ సీఎం చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని మహా యజ్ఞంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. డాక్టర్ జి. వి. వెన్నెల , డిసిసి అధ్యక్షులు కే. యమ్ ప్రతాప్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్ణ శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, మరియు జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## డా.జస్టిస్ అంబటి లక్ష్మణరావు కు
## నివాళులర్పించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



పొన్నూరు **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలో శనివారం ప్రముఖ న్యాయవాది, జస్టిస్ అంబటి లక్ష్మణరావు సంస్కరణ సభ జరిగింది. ఈ సభలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు , సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ అంబటి లక్ష్మణరావు మన ప్రాంతం వారు కావటం మనందరికీ ఎంతో గర్వకారణమని కొనియాడారు. న్యాయవాది వృత్తిలో ఎందరో పేదలకు సేవ చేసిన మహానీయుడు అంబటి లక్ష్మణరావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.కిసాన్ ఫారం అధ్యక్షులుగా లోక్ సత్తా ఉద్యమ అధ్యక్షులుగా పనిచేసి ఎనలేని సేవలు అందించారని తెలిపారు.

## నందిగామ నియోజకవర్గ
## సమన్వయకర్త గా మందా వజ్రయ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**/నవంబర్ 02(జనం రిపోర్టర్):** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు రాష్ట్రవ్యాప్తంగా 62 అసెంబ్లీ నియోజకవర్గాలకు నియోజకవర్గ సమన్వయకర్తలను నియమించారు. దీనిలో భాగంగా నందిగామ అసెంబ్లీ నియోజకవర్గానికి సమన్వయకర్తగా మందా వజ్రాయ్య ను నియమించారు. ఈ సందర్భంగా మందా వజ్రయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి కి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . నా,ఈ నియామకానికి సహకరించిన ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్ర కిరణ్ కు ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మొవ్వ.మోహన్ రావు, నందిగామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేటి సతీష్,పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో నియోజక సమన్వయకర్తగా నియమించినందున నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచనలు సలహాలతో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ కి పూర్వవైవం వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.

# కుల గణన సమగ్ర సర్వే నమూనా పత్రాల ఆవిష్కరణ

పటాన్చెరు నియోజకవర్గం, నవంబర్ 02, జనం రిపోర్టర్,

సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం,

రాజకీయంగా బీసీలకు పెరగనున్న అవకాశాలు,

ఆర్థిక సర్వే తో ఉపాధి కల్పన కు ప్రణాళిక.

గ్రామగ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్దులై కుల సర్వే ను ప్రతి ఇంటికి చేరవాయాలి నీలం మధు ముదిరాజ్.





**/నవంబర్ 02(జనం రిపోర్టర్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, బీసీ కులగణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం అంబేద్కర్ భవన్ లో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి తో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ లోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కులగణన తర్వాత సంక్షేమ పథకాలు మరింత వేగవంతమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభివృద్ధి అందుతుందని హామీ ఇచ్చారు.ఈ కులగణన కార్యక్రమని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలి అని అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ , ఆంజనేయులు, తోపాజీ అనంత కిషన్,పులిమామిడి రాజు,శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్,వివిధ మండల,బ్లాక్ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కుల గణన ద్వారా బడుగు బలహీన
## వర్గాలకు న్యాయం జరుగుతుంది



హసన్ పర్తి మండలం **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు ఏఐసిసి మరియు టిపిసిసి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పై విస్తృత స్థాయి సమావేశంలో హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి పాల్గొని అవగాహన కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సమావేశం చేపడుతున్నది. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలని కులగణన చేపట్టింది కుల గణన అన్ని కులాల వారు పాల్గొని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు దేశంలోనే కుల గణన చేపట్టిన మొదటి రాష్ట్రం గా తెలంగాణ రాష్ట్రం ఖ్యాతి గడించనుంది. పేద బలహీన వర్గాల వారు అత్యున్న స్థాయికి వెళ్లడానికి కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 70% ఉన్న బలహీన వర్గాల వారు సామాజికంగా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కుల గణన ఉపయోగపడుతుంది. అనంతరం బీసీ సంఘాల నాయకుల సలహాలు సూచనలు స్వీకరించి వారు అందజేసిన వినతులను ఏఐసీసీకి మరియు టిపిసిసి కి పంపిస్తామని నాయకులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యేలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మరియు డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు మరియు ప్రొఫెసర్ వెంకట్ నారాయణ,సుధాకర్, మరియు బిసి కుల సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనమా పదవి స్వీకార సభలో పాల్గొన్న అంబటి



పొన్నూరు **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** గుంటూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు తో గుంటూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్ర బాబు (డైమండ్ బాబు) పదవీ స్వీకార సభలో పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురలీకృష్ణ పాల్గొని వనమాకు శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు నగరంలో వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే విధంగా కలిసికట్టుగా అందరూ పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దీపం పథకంలో సంవత్సరానికి ఉచితంగా
## మూడు సిలిండర్లు అందజేస్తాం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జిలుగుమిల్లి/**నవంబర్ 02(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న %ఎజూ% గ్యాస్ కంపెనీ నందు దీపం 2 కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు




పోలవరం నియోజకవర్గంలో దీపం 2పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల ని అందజేసిన స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పసుపులేటి రాము , సుంకవల్లి సాయి చాత్రాతి ప్రసాద్ , గ్యాస్ డీలర్ పైదా దుర్గా , నాలి శ్రీను మరియు %చీణూ% పట్టణ, మండల,స్థానిక నాయకులు, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరు హాస్పిటల్ కి వెళ్లి ఎన్టీఆర్ భరోసా
## పెన్షన్ అందజేసిన గ్రేట్ 5 సెక్రెటరీ



టి నరసాపురం/**నవంబర్ 02(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టీ .నర్సాపురం మండలం గండిగూడెం గ్రామం లో గల కొక్కొండ పార్వతి ఇటీవల గుంటూరు %చీ=×% హాస్పటల్లో చేరియున్నారు అది తెలుసుకున్న జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు ఆదేశాలతో నవీన్ కొరివి శ్రీకాంత్ సచివాలయం గ్రేడ్ 5సెక్రెటరీ నీ గుంటూరు ఆస్పత్రికి పంపించి పెన్షన్ ఇప్పించడం జరిగింది పెన్షన్ అందుకున్న ఆమె హర్షం వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వాని కి రుణపడి ఉంటామని ఆమె అన్నారు

## అమరచింతలో నవంబర్ 4 న బొడ్రాయి
## ప్రతిష్టాపన వార్షికోత్సవ పూజ కార్యక్రమం



అమరచింత వనపర్తి జిల్లా **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** అమర చింత మునిసిపాలిటీ కేంద్రంలో గత సంవత్సరం నవంబర్ నెలలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కనివిని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా ప్రతిష్టాత్మకంగా జరిగాయి.బొడ్రాయి ప్రతిష్టాపన చేసి సంవత్సరం కావస్తున్న నేపథ్యంలో నవంబర్ 4 వతే దికార్తీక సోమవారము రోజు ఉదయం 7 :30 గంటల నుంచి బొడ్రాయి ప్రతిష్ఠా వార్షికోత్సవ ప్రధాన పూజ కార్యక్రమాలు మహంకాళి విధిలోని శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి మాత దేవాలయం దగ్గర జరుగుతాయి.అందులో భాగంగా వేద బ్రాహ్మణుల చే బోడ్రాలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు ప్రతి బొడ్రాయి దగ్గర ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. పట్టణ ప్రజలు మహిళలు ప్రతి ఒక్కరూ మీకు దగ్గర ఉన్న బొడ్రాయి ల దగ్గర భక్తి శ్రద్ధలతో సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి పూజించి నైవేద్యం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలి.ఇట్టి కార్యక్రమాల్లో పట్టణ ప్రజలందరూ పాల్గొని బొడ్రాయి వార్షికోత్సవ పూజ కార్యక్రమం జయప్రదం చేయాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.

## నవంబర్ 15న. జంగాలపల్లి లో శ్రీ లక్ష్మీ నరసింహ
## స్వామి కల్యాణ మహోత్సవంకు ముఖ్య అతిథిగా
## పాల్గొననున్న ఎమ్మెల్యే మక్కంసింగ్ రాజ్ ఠాగూర్...



రామగుండం **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** జంగాలపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం నవంబర్ 15న. జంగాలపల్లి గ్రామంలో ఆలయ పూజారి, ఆలయ కమిటీ యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అందరూ కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కంసింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్టీపీసీ టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్ పాషా హాజరు కాబోయే, ఈ కార్యక్రమాని కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ ఆధ్వర్యంలో... జెసిబి, బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తో గుడి చుట్టూ, రోడ్లను శుభ్రం చేయించడం జరిగింది.

## గ్రహణం పట్టినట్లుగా....పొగ మంచులో బందీయైన పల్లెలు



చొప్పదండి **/నవంబర్ 02(జనం రిపోర్టర్):** శనివారం రోజు ఉదయం చొప్పదండి పట్టణ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల పల్లెలు తీవ్రమైన పొగ మంచుతో కప్పబడి ఉదయం 8 ప్రాంతంలో కూడా ఎదుటివారు కనబడకుండా దట్టమైన పొగ మంచు కురవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.ఈ విషయమై కొందరు స్థానికులు మాట్లాడుతూ.... ఢిల్లీ లాంటి మహానగరాల్లో పెరిగిన వాతావరణ కాలుష్యం, వాహనాల నుండి వెలువడే విపరీతమైన పొగ వల్ల ఆ ప్రాంతాలు తీవ్రమైన పొగ మంచుతో కప్పబడి ఉండడం తెలిసిన విషయమే.... అదే తరహాలో మన ప్రాంతాల్లో కూడా వాతావరణం కాలుష్యం కావడం, దీపావళి సందర్భంగా అధిక మోతాదులో టపాసులు పేల్చడం వల్ల తద్వారా వచ్చే పొగతో, అలాగే రైతులు తమ పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే పొగ వల్ల కూడా ఇలాంటి దట్టమైన పొగ మంచు కురవడం జరిగిందేమోనని అంటున్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

## నవాబుపేట మండలానికి నవాబు వై.. బాధ్యతలు నిర్వహించిన మహా గొప్ప నేత.. ఇటుకల గోపాల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/నవాబుపేట్ **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** మండలంలోని గత కొన్ని సంవత్సరాలుగా మండల విద్యాధికారి బాధ్యతలు చేపట్టి మరో మండలానికి బదిలీపై వెళ్తున్న మాజీ ఎంఈఓ ఇటుకల.గోపాల్ కు మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శనివారం శ్రీ సాయి గార్డెన్లో ఆత్మీయ వేడుకోలు సన్మానం ఘనంగా నిర్వహించి ఆయన చేసిన,విన్యాసాలు, పాటలు, కవితలు,చిత్రపటాలు, చేసినసేవలనుజ్ఞాపికనుఅందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..గత 9..సంవత్సరాలుగా మండలానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు.ఈ సభను ఉద్దేశించి ఎంఈఓ గోపాల్ మాట్లాడుతూ.. మండల విద్యాధికారిగా నన్ను ఆదరించి,అభిమానించినందుకు చాలా సంతోషకరమని మండలంలోని ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు విద్యార్థులకు మెరుగైన విద్య





నాణ్యమైన భోజనం ఉపాధ్యాయుల సమయపాలన పై దృష్టి సాధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏ సమస్యలు ఉన్న సకాలంలో పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేశానని అనుకుంటున్నాను.అలాగే నావల్ల చిన్నచిన్న పొరపాట్ల వలన ఉపాధ్యాయులకు ఇబ్బంది కలిగి ఉంటే పెద్ద మనసుతో మన్నించాలని,మీ ఆధారభిమానాలు నాపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ పాఠశాల,కేజీబీవి, మోడల్ స్కూల్, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు, యుటిఎఫ్, టి యు టి ఎఫ్ వివిధ సంఘాల ఉపాధ్యాయ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మాది మంచి ప్రభుత్వం మెతక ప్రభుత్వం కాదు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



గోపాలపురం/**నవంబర్ 01(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా ఐ. ఎస్. జగన్నాధపురం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సంక్షేమం కంటే మెరుగైన సంక్షేమం ఇస్తామన్న మాటను అమలు చేస్తున్నాం ఆడబిడ్డల రక్షణకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం వైసీపీ మద్దతుదారులు సోషల్ మీడియాలోనూ... బయట చేస్తున్న ప్రతి ఆగడంపైనా నిఘా ఉంది వైసీపీ నాయకులకు చింత చచ్చినా పులుపు చావడం లేదు మహిళలు, ఆడబిడ్డలపై నోరు పారేసుకునే ప్రతి ఒక్కరికీ కఠిన శిక్షలు తప్పవు వైసీపీ నాయకుడి నుంచి ఆయన సోదరి రక్షణ కోరితే భద్రత కల్పిస్తాం అధికారులు ప్రభుత్వానికి పేరు తెచ్చేలా పనిచేయాలి సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉంటాను సనాతన ధర్మ పరిరక్షణకు పార్టీలో 'నారసింహ వారాహి గణం' విభాగం ఏర్పాటు ఏలూరు జిల్లా ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలో దీపం – 2 పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని



ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

## హెూంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ డిపార్ట్మెంట్ లో భాగమే

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఈ రోజు జిల్లా హెూం గార్డ్స్ అధికారులతో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా హెూంగార్డ్స్ అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ కుటుంబం లో భాగమే. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ,క్రమశిక్షణతో మెలగాలని, తమ పనిచేసే చోట్లలో అంకిత




భావం తో పని చేయాలనీ,పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ప్రతి అధికారి పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు కలసికట్టుగా, సమన్వయం తో కలసి పని చేసినప్పుడే జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వస్తుంది.ఎవరు కూడ జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు చెడు పేరు వచ్చే విధంగా ప్రవర్తించ వద్దు. హెూంగార్డ్స్ అధికారులు తెలిపిన సమస్యలు తన (జిల్లా ఎస్పీ) పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం, ఉన్నత అధికారులు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను కూడ వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి మరియు ప్రభత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అని హెూంగార్డ్స్ అధికారుల సమస్యల పైన ఎస్పీ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెూంగార్డ్స్ అధికారులు తమ సమస్యలకు సమబంధించిన మెమోరాండంను జిల్లా ఎస్పీ కి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ డేవిడ్, జిల్లా హెూంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా,జిల్లా లోని హెూంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్యార్మీ పండుగ అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల



పొన్నూరు **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఇబి హాస్పటల్ జండా చెట్టు దగ్గర శనివారం ఆటోనగర్ యూనియన్ వారి ఆధ్వర్యంలో గ్యార్మీ పండుగ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఆయనతోపాటు ఆటోనగర్ యూనియన్ అధ్యక్షుడు ఉస్మాన్ మేస్త్రి , ఆటోనగర్ యూనియన్ సభ్యులు, మైనార్టీ నాయకులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి జాతర ఉత్సవాలకు






వికారాబాద్ జిల్లా ప్రతినిధి : అనంతగిరి **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి జాతర ఉత్సవాలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యి స్వామివారిని దర్శించుకున్నారు శనివారం ఆలయ ధర్మకర్త ఈవో మాట్లాడుతూ ఈ నెల 11.11.2024 నుండి 25.11.2024 వరకు జరిగే కార్తీక మాసం పెద్ద జాతర ఉత్సవాలు జరుగు సందర్భంగా స్వామి వారిని దర్శించుకునటకు గాను ఈ రోజు సాయంత్రం అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ని ఆహ్వానించడం జరిగింది.. ఇట్టి ఉత్సవాలలో స్వామి వారి దర్శనమునకు వస్తానని స్పీకర్ తెలిపారు.

## గ్రామాలలో వీధి కుక్కల వీరంగం ....!!

**మేకలను,చిన్నపిల్లలను,వృద్ధులను వెంబడించి దాడి చేస్తున్న పట్టించుకునే వారే లేరా??...!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవాబుపేట్ **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** మండల పరిధిలోని వివిధ గ్రామాలలోఅక్నాపూర్ పులుమామిడి, ఎల్లకొండ, ఎక్ మామిడి,గ్రామంలో కుక్కలు ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గ్రామంలోకి కొత్త కొత్త కుక్కలు చేరి గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ మేకలను వేటాడి చంపేస్తున్నాయి. అలాగే చిన్న పిల్లలు,వృద్ధులు, సైకిల్,ద్విచక్ర వాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో గ్రామ ప్రజలు బెంబేలెత్తుతున్నారు.రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపులు గుంపులుగా వచ్చి పెద్దగా అరుస్తూ రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.రాత్రిపూట ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులను కుక్కలు వెంబడించి గాయపరుస్తున్నాయి. ఈ గ్రామానికి చెందిన కుక్కలే కాకుండా కొత్త కొత్త కుక్కలు రావడంతో వేరే కుక్కలను తెచ్చి ఇక్కడ వదిలారని గ్రామ ప్రజలు భయపడుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి గ్రామం నుంచి కుక్కలను పట్టుకెల్లాలని కోరుతున్నారు.

## కురుమూర్తి స్వామిని దర్శించుకున్న ఐపీఎస్ రమేష్ రెడ్డి దంపతులు



అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 2 జనం రిపోర్టర్: మహబూబ్నగర్ జిల్లా చిన్నచిత్తకుంట మండలం అమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కాంచన గుహలో వెలసిన కురుమూర్తి స్వామిని మస్తిపురం నివాసి ఐపీఎస్ రమేష్ రెడ్డి సతీమణి సుచరిత దంపతులు దర్శించుకున్నారు. దేవాలయం దగ్గర సత్యనారాయణ రథం జరుపుకోవడం జరిగింది. భారీ సంఖ్యలో మసిపూర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా అన్నదానం కార్యక్రమాలు చేయడం జరిగింది.

## బండి సంజయ్ గారూ..

## తిట్ల పురాణం పక్కన పెట్టి రహదారిని విస్తరిస్తే మంచిది..

**హైదరాబాద్, :** కేంద్ర మంత్రి బండి సంజయ్ తిట్ల పురాణం బందు చేసి జాతీయ రహదారి కోసం ఎక్సటెన్షన్ చేయాలని కోరుతున్నా అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విభజన చట్టం ద్వారా ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కేంద్రం ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చిందన్నారు. జాతీయ 365 సూర్యాపేట నుండి దుద్దెడ వరకు ఉండేది, దుద్దేడ నుండి సిరిసిల్ల మీదుగా కోరుట్లకు వరకు రహదారి విస్తరించాలని ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జాతీయ రహదారి కోరుట్ల నుండి దుద్దెద వరకు వెన్ను పూస లాగ ఉండేలా ప్రతిపాధించామన్నారు. బండి సంజయ్ తిట్ల పురాణం బందు చేసి జాతీయ రహదారి కోసం ఎక్సటెన్షన్ చేయాలని కోరుతున్నానని అన్నారు. సిరిసిల్ల నుండి పాములాగా రహదారి వేస్తున్నారు దానిని విరమించుకోవాలని తెలిపారు. సిరిసిల్ల లో ఉన్న మధ్య తరగతి ప్రజలు రహదారి లో జాగలు కోల్పోతున్నారని మండిపడ్డారు. రైల్వే లైన్ ఎలా వస్తుందో దాని ప్రక్కన రహదారి వేసేలా కృషి చేయాలన్నారు. రాజమండ్రి లో ఉన్న మాదిరిగా తెలంగాణలో రైల్వే కం బ్రిడ్జి రహదారి నిర్మాణం చేయాలని తెలిపారు. స్వాతంత్ర్య వచ్చినప్పటి నుండి తెలంగాణ కు చాలా అన్యాయం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి విజయవాడ, ఆర్మూరు నుండి జాగ్దేవ్ పూర్ వరకు రెండు రహదారులు రావడం జరుగుతుందన్నారు. రెండు జాతీయ రహదారి ఎక్టెన్షన్ అయ్యేలా కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ తో మాట్లాడి బండి సంజయ్ కృషి చేయాలని అన్నారు. రహదారి విస్తరణ ఎక్సటెన్షన్ చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. మంచి రోడ్డు లేకపోతే మనమే నష్టపోతామన్నారు. భూములు కోల్పోయిన వారికి రెట్టింపు పరిహారం ఇవ్వాలన్నారు.

## ఇది కదా అసలైన పండుగ.. మళ్ళీ తగ్గిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,:** దీపావళి ముగియగానే బంగారం ధరలు వరుసగా తగ్గుముఖం పట్టాయి. పసిడి ధర రెండో రోజు గరిష్టంగా రూ. 160 తగ్గింది. దీంతో ఈ రోజు (నవంబర్ 2) మళ్ళీ గోల్డ్ రేటు పతనమైంది. ఈ కథనంలో దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.80,400.. 22 క్యారెట్ల ధర రూ.73,700 వద్ద ఉంది. దీన్ని బట్టి చూస్తే నిన్నటి కంటే ఈ రోజు గోల్డ్ ధరలు వరుసగా రూ.150, రూ.160 తగ్గినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో మాదిరిగానే బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా ఇదే ధరలు ఉంటాయి. చెన్నైలో కూడా పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. నేడు పసిడి ధర రూ.150, రూ.160 తగ్గింది. దీంతో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.80,400 కాగా.. 22 క్యారెట్ల రేటు రూ.73,700 వద్ద ఉంది. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాకుండా.. దేశ రాజధాని నగరంలో కూడా ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 200 తగ్గింది. 24 క్యారెట్ల 10 గ్రామ్స్ పసిడి రేటు రూ. 160 తగ్గింది. కాబట్టి ఈ రోజు ఢిల్లీలో బంగారు ధర రూ. 80,550 (10 గ్రా 24 క్యారెట్స్), రూ. 73,800 (10 గ్రా 22 క్యారెట్స్) వద్ద ఉంది. వెండి ధరలు బంగారం ధరలు తగ్గినప్పటికీ.. వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. దీంతో కేజీ వెండి రేటు రూ.1,06,000 వద్ద నిలిచింది. నిన్న రూ. 3000 తగ్గిన వెండి ఈ రోజు ఎలాంటి పెరుగుదలను, తగ్గుదలను నమోదు చేయలేదు.

## వైఎస్ జగన్ కుటుంబంపై దుష్ప్రచారం చేస్తే ఊరుకోం: కాకాణి

నెల్లూరు, : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిట్రిక్స్‌కు తెరలేపారని, మాటలు తప్ప, చేతలు




శూన్యమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. కోటి 47 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. సగానికి సగం మందికి ఉచిత గ్యాస్ కట్ చేశారని ధ్వజమెత్తారు. ఆయన నెల్లూరులో శనివారం మీడియాతో మాట్లాడారు. "చంద్రబాబు మోసపురిత హామీలపై ఎమ్మెల్యేలే ఆగ్రహంతో ఉన్నారు. సూపర్ సిక్స్.. సూపర్ ప్లాఫ్‌గా మారింది. లా అండ్ ఆర్డర్‌లో చంద్రబాబు ఫెయిల్ అయ్యారు. నిత్యావసరాలు ధరలు పెంచేయ్యడంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. పోర్టులు, హాస్పిటల్స్‌ను ప్రైవేటీకరణ చేస్తున్నారు. వైఎస్ జగన్ కుటుంబం మీద బురద చల్లుతున్నారు. ఫేక్ న్యూస్ ప్రచారం చెయ్యడంలో మంత్రి నారా లోకేష్ దిట్ట. వైఎస్ జగన్ కుటుంబం గురించి నీచంగా ప్రచారం చేస్తున్నారు. వైఎస్ జగన్ ఆస్తి పంపకాలు కోర్టులో ఉండగా దాన్ని కూడా చంద్రబాబు రాజకీయం చేస్తూ.. రాజకీయ పబ్బం గడుకుంటున్నారు. రెండేళ్ల క్రితం విజయమ్మ కారు ప్రమాదానికి గురైతే.. అందులో కుట్ర కోణం ఉందని ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారు...ఎన్టీఆర్‌ను ఎవరు చంపేశారో.. ఎవరు వెన్నుపోటు పొడిచారో అందరికి తెలుసు.ఆయన చనిపోవడానికి కారకులు చంద్రబాబు కాదా?. జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం ముగించుకుని వస్తుంటే ప్రమాదం జరిగింది.. అందులో కుట్ర కోణం ఉందా.?. హరికృష్ణ మరణం, జానకి రామ్ మృతిలో కుట్ర కోణం ఉందని మేము భావించాలా.?. తండ్రి మరణిస్తే.. తల కొరివి పెట్టడానికి మనసు రాని వ్యక్తి చంద్రబాబు... చంద్రబాబుకి రూ. 1300 కోట్ల ఆస్తులు ఉంటే అందులో తమ్ముడికి, చెల్లెళ్లకి వాటా ఇచ్చారా? కుటుంబ విషయాల్లో తల దూర్చడం అవసరమా?. తనకి ప్రాణహాని ఉందని పవన్ కళ్యాణ్ ఇంట్లోని ఆడ బిడ్డ మీడియా ముందుకు వచ్చి చెప్పిన విషయం పవన్‌కు గుర్తులేదా?. 77 మంది మహిళలు అఘాయిత్యాలకు గురైతే.. వాటి గురించి పవన్ కనీసం మాట్లాడలేదు. అలాంటి వ్యక్తి షర్మిలకి భద్రత కల్పిస్తామని చెప్పడం సిగ్గుచేటు...ఇసుక, మద్యం మాఫియాలకు కూటమి ఎమ్మెల్యేలే పాల్పడుతున్నారు. పవన్‌కు దమ్ముంటే వారిని తొక్కి పెట్టినార తియ్యాలి. పోలీసులు పెట్టే కేసులకు భయపడే వాళ్లు వైఎస్సార్‌సీపీలో ఎవ్వరూ లేరు. జగన్ పాలనకి చంద్రబాబు పాలనకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. వైఎస్ జగన్ పాలన చూసి చంద్రబాబు బుద్ధి తెచ్చుకోవాలి. కుటుంబాల మీద దుష్ప్రచారాలు చేస్తే.. మేం కూడా అలాగే వ్యవహరించాల్సి ఉంటుంది. అరెస్టులకు, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు" అని అన్నారు.

## కాళీ నిమజ్జనంలో రాళ్లదాడి

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలో కాళీమాత విగ్రహం నిమజ్జనంలో అల్లర్లు చోటుచేసుకున్నాయి.



రాజాబజార్ పరిధిలోని నార్కెల్‌దంగ ప్రాంతంలో కాళీమాత విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తుండగా రాళ్ల దాడి జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమయ్యారు. ఘటనా స్థలంలో ఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించారు. కాళీమాత విగ్రహం నిమజ్జనం ఊరేగింపుపై రాళ్లు రువ్విన ఘటన స్థానికంగా కలకలంరేపింది. అప్రమత్తమైన పోలీసులు ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మరోవైపు నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రాళ్ల దాడి జరగలేదని కోల్‌కతా పోలీసులు సోషల్ మీడియా సైట్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. పార్కింగ్ విషయంలోవివాదం జరిగిందని, దీనిని బీజేపీ నేతలు రాళ్లదాడి ఘటనగా చెబుతున్నారని పోలీసులు ఆరోపిస్తున్నారు. హిందువులు చేపట్టిన ఊరేగింపుపై మమతా బెనర్జీవర్గానికి చెందినవారు రాళ్లు రువ్వారని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా ఆరోపించారు. మమతా బెనర్జీ వెంటనే నిందితులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తక్షణమే పదవి నుండి వైదొలగాలని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఈ ఘటనపై బీజేపీ నేత సువేందు అధికారి మాట్లాడుతూ రాజాబజార్‌లో కాళి నిమజ్జనం ఊరేగింపుపై దాడి జరిగిందని, పోలీసులు భక్తులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

## కులగణన నుంచి ఎస్జీటీలకు మినహాయింపు



**హైదరాబాద్, :** కులగణనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల ఆరో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే కులగణనకు ప్రాథమికోన్నత, హైస్కూల్లలో పనిచేస్తున్న టీచర్లను మినహాయిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. కులగణనలో 36,549 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీలు), 3,414 మంది ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, 6,256 మండల రిసోర్స్ పర్సన్లు, 2వేల మంది మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొననున్నారు. ఈనెల 6 నుంచి కులగణనకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సంకల్పించింది. కులగణన నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు మాత్రమే ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తాయి. భోజన విరామం అనంతరం ఉపాధ్యాయులు కులగణన ప్రక్రియలో పాల్గొంటారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com